రేపే సా॥ 5-30 గం॥కు ప్రారంభం
జీవిత భీమా సేవా కేంద్రం
నిర్వాహకులు : శ్రీ కూరపాటి కృష్ణమూర్తి
[illegible] [ఫోన్ నెం. 70804]
ప్రారంభకులు : శ్రీ బి. రాయు
జోనల్ మేనేజర్, L.I.C. (సౌత్ జోన్)
అధ్యక్షులు : శ్రీ ఎస్. బి. రాజా
సీనియర్ డివిజనల్ మేనేజర్ L.I.C. (మచిలీపట్నం డివిజన్)

VISALAANDHRA Phone No. 75301
ఉదయం
*** Regd No. 20
# విశాలాంధ్ర
704120
సంపుటి 23 సంచిక 30
విజయవాడ 26-4-73 గురువారం
6 పేజీలు 15 పైసలు

మూడవతరగతి బోగీలలో పెరుగుతున్న రద్దీ

లోక్‌సభకు సమర్పించిన నివేదికలో రైల్వే కన్వెన్షన్ కమిటీ తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

మూడవతరగతి బోగీలలో విపరీతంగా పెరిగిపోతున్న రద్దీపట్ల రైల్వే కన్వెన్షన్ కమిటీ తన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

సబర్బన్ రంగంలో ప్రయాణికుల నుండి వచ్చే ఆదాయంలో 87 శాతం మూడవ తరగతి ప్రయాణికుల నుండి వస్తున్నది. వారి ఇబ్బందులను తొలగించటానికి సత్వర చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించింది.

ఎయిర్‌కండిషన్ బోగీలు తొలగించి, ఇన్‌స్పెక్షన్ కోచ్‌లను క్రమేపీ తగ్గిస్తూ అదనపు మూడవ తరగతి బోగీలను అదే మూడవ తరగతి ప్రయాణీకుల రద్దీని తొలగింపుకు [illegible] కార్యక్రమాన్ని చేపట్టాలని కమిటీ సూచించింది.

ఇతర [illegible] అదనంగా [illegible] ప్రత్యేక పెట్టెలని కమిటీ అభిప్రాయ పడింది.

మూడవ తరగతి ప్రయాణీకులకు పడుకునే వసతి, కనీసం మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళలోనూ, రాత్రి ప్రయాణించే రైళ్ళలో కల్పించాలని [illegible] కూడా [illegible] ఏర్పాటు చేయాలని కమిటీ కోరింది.

రైల్వే సిబ్బంది అన్ని తరగతులకు చెందినవారికి సమాన సంఖ్యలో ప్రోత్సాహకాలు ఇవ్వాలని, [illegible] వారి సంఖ్య [illegible] సిఫారసు చేసింది. రైళ్ళలో భోజనం, వసతిగృహ సర్వీసులు మెరుగుపరచాలని కమిటీ పునరుద్ఘాటించింది.

ధార్మిక సంస్థలు, విద్యాసంస్థల సహకారంతో "మీ స్వంతదేశాన్ని చూడండి" అనే పేరుతోగల పథకాన్ని విద్యార్థులు, పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే కార్మికుల ప్రయోజనార్థం నడపాలని సూచించింది.

ప్రయాణ సంస్థలతో సమన్వయంగా విదేశీ యాత్రికుల కొరకు ఆకర్షణీయమైన సమగ్ర కార్యక్రమాన్ని విదేశీ మారకం సంపాదనకు [illegible] రూపొందించాలని కమిటీ అభిప్రాయపడింది.

పెట్రోలియం మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

1972-'73వ సంవత్సరంలో దేశంలో ప్రస్తుతం పనిచేస్తున్న 9 ఆయిల్ శుద్ధి కర్మాగారాలు 1.93 కోట్ల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను ఉత్పత్తి చేశాయి.

వీటి ఉత్పాదక శక్తి మొత్తం 2 కోట్ల టన్నులు. ప్రభుత్వరంగంలో ఉన్న కర్మాగారాలలో 1.13 కోట్ల టన్నులు, ప్రైవేట్ రంగంలో ఉన్న కర్మాగారాలలో 78.3 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి చేయబడింది.

పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో పై విషయం పేర్కొనబడింది. కొచ్చిన్, మద్రాసులలో గల రెండు శుద్ధి కర్మాగారాలను విస్తృతం చేయనున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని హల్దియా లోనూ, అస్సాంలోని బొంగైగాంవ్ లోనూ, ఉత్తర ప్రదేశ్‌లోని మధురలోనూ కొత్త కర్మాగారాలు నెలకొల్పబడుతున్నాయి.

ఉపేయిమా, (ఫాన్సు) దేశాల సహాయంతో హల్దియాలోని కర్మాగారం నెలకొల్పబడుతుంది. ఈ ప్యాక్టరీ నిర్మాణానికి మొత్తం రు. 67.5 కోట్లు వ్యయం అవుతుంది. సంవత్సరానికి 25 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేస్తుంది.

బొంగైగాంవ్‌లో నెలకొల్పే కర్మాగారానికి రు. 15 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయబడింది. సంవత్సరానికి ఈ ప్యాక్టరీలో 10 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి అవుతుంది. ఈ కర్మాగారం 1976లో ఉత్పత్తి ప్రారంభిస్తుందని భావించబడుతోంది.

ఐదవ ప్రణాళికలో రాష్ట్రాల ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఐదవ ప్రణాళికా కాలంలో కనీస అవసరాల కార్యక్రమం క్రింద 18 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల నుండి ప్రతిపాదనలు అందాయని ప్రణాళికా శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియా నేడు లోక్‌సభలో చెప్పారు.

కనీస అవసరాల కార్యక్రమం మొత్తం రు. 1300 కోట్లు కేటాయించగా కొత్తగా చేసిన ప్రతిపాదనలు రు. 3100 కోట్ల దాకా వున్నాయని మంత్రి చెప్పారు. రాష్ట్రాలకు నిధుల కేటాయింపుపై తుది నిర్ణయాన్ని రాష్ట్రాలతో చర్చల అనంతరం నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు.

హైదరాబాదులో కలరా మహమ్మారి వ్యాప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 25

నగరంలో కలరా, మశూచి వ్యాధులు వ్యాపించిన దృష్ట్యా [illegible] ఇప్పటికే మునిసిపల్ వారు ఆసుపత్రుల్లో [illegible] ఒక ప్రత్యేక [illegible] ఏర్పాటు చేశారని వారు ఒక ప్రకటనలో కోరింది. వారు [illegible] ఇవ్వడానికి ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలియజేసింది.

వాక్సిన్లు ఇంటింటికీ వచ్చి కూడా ఇంజక్షన్లు ఇస్తున్నారని తెలిపింది.

[illegible] ఈ వ్యాధి సోకిన వెంటనే సమీపంలో ఉన్న వారిని [illegible] వైద్య సహాయం పొందటానికి [illegible] కార్పొరేషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

సుప్రీంకోర్టు తీర్పు లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ప్రాథమిక హక్కుల కేసుపై సుప్రీంకోర్టు తీర్పు నేడు లోక్‌సభలో ప్రస్తావనకు వచ్చింది.

జనసంఘ్ సభ్యుడు శ్రీ వాజ్‌పేయి ముందు ఈ విషయం లేవనెత్తగా ప్రతిపక్ష సభ్యులందరూ లేచి ఈ విషయమై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టపరుస్తూ ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

ఈ విషయమై ఒక ప్రకటనను అనుమతించాలా వద్దా అనే ప్రశ్నపై తానింకా ఎలాంటి నిర్ణయానికి రాలేదని స్పీకర్ శ్రీ ధిల్లాన్ చెప్పారు. ఈ విషయాన్ని తాను పరిశీలించాలని ఆయన అన్నారు.

శ్రీ జైపాల్ రెడ్డి ఎన్నిక చెల్లుబడి

హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 25

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభకు శ్రీ జైపాల్‌రెడ్డి ఎన్నిక చెల్లుతుందని నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

ఈ నియోజకవర్గంలో ఓడిపోయిన శ్రీ [illegible] రెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటీషన్‌ను న్యాయమూర్తి శ్రీ కె. రామచంద్రరావు కొట్టివేశారు. శ్రీ జైపాల్‌రెడ్డి అవినీతికర పద్ధతులను అవలంబించారని పిటీషనర్ చేసిన ఆరోపణను న్యాయమూర్తి తిరస్కరించారు.

వేర్పాటు ఉద్యమ సందర్భంగా దాడులు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

వేర్పాటు ఉద్యమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ, ఎక్సైజ్, సేల్స్ టాక్స్ శాఖలకు చెందిన 17 కార్యాలయాలపైన, రోడ్డు రవాణా సంస్థకు చెందిన 50 బస్సులపైనా దాడులు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంతవరకు అందిన సమాచారం తెలుపుతుందని నేడు లోక్‌సభలో హోంశాఖ ఉపమంత్రి శ్రీ ఎఫ్. హెచ్. మొహిసిన్ తెలియజేశారు.

రాష్ట్రంలో 8 ప్రాంతాలలో [illegible] 9 మంది శాసనసభ్యులపైన, 11 మంది రాజకీయ కార్యకర్తలపైన దాడులు జరిగాయని ఆయన చెప్పారు.

శాంతి భద్రతలను నెలకొల్పేందుకు అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నదని శ్రీ మొహిసిన్ తెలిపారు.

అంచనాల విభాగం పునర్వ్యవస్థీకరణ

—ఆర్థిక మంత్రిత్వ శాఖలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

[illegible] గతంలో అనుసరించిన [illegible] పద్ధతులకు భిన్నమైన [illegible] అంచనాల విభాగాన్ని ఆర్థిక మంత్రిత్వశాఖ పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు అధికారయుతంగా ప్రకటించబడింది.

1972 సంవత్సరాపు [illegible] అంచనా వ్యయం బాగా పెరిగిపోయిందని, [illegible] కొన్ని [illegible] మార్పిడి చేయనున్నారని 1972-73 సంవత్సరపు ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదికలో వుంది. అంచనాల విభాగం [illegible] పునర్వ్యవస్థీకరించిన తరువాత [illegible] ఆ, మ, అన్ని కూడా పాటించవలసి వుంటుంది.

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 25

విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 103.8 ఫారన్‌హీట్ డిగ్రీలు.

హైదరాబాదులో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 105.8 ఫారన్‌హీట్ డిగ్రీలు.

ఉర్దూ పత్రికలకు సౌకర్యాలు

లోక్‌సభలో శ్రీ గుజ్రాల్ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఉర్దూ పత్రికలకు ఆదనంగా న్యూస్‌ప్రింట్, అడ్వర్టైజ్‌మెంట్లు, ఇతర సౌకర్యాలు కల్పించబడతాయని నేడు లోక్‌సభలో సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ హామీ ఇచ్చారు.

ఉర్దూ పత్రికల అభివృద్ధికి తోడ్పడేందుకు అడ్వర్టైజ్‌మెంట్లు [illegible] లేదని ఆయన అంగీకరించారు.

ఉర్దూ అభివృద్ధి సమస్యను పరిశీలిస్తున్న [illegible] కమిటీ, ఉర్దూ జర్నలిజాన్ని అభివృద్ధి చేసే విషయాన్ని కూడా పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

ఐ.పి.సి. 153 (ఎ) క్రింద పత్రికలపై పెట్టిన కేసుల్లో 66 శాతం ఉర్దూ పత్రికలపైననే వున్నాయని, వాటిని ఎత్తివేయాలని [illegible] శ్రీ వి. కె. [illegible] అడిగారు.

ఈ కేసులు [illegible] రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టినవని [illegible] వాటిని పూర్తిగా [illegible] మేముకూడా అభిప్రాయపడుతున్నాం అని మంత్రి అన్నారు.

ఉర్దూ పత్రికలపై పెట్టిన కేసులన్నిటిని ఉపసంహరించుకోవాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశిస్తుందా అని శ్రీ రామ [illegible] ప్రశ్నించగా ఈ విషయంలో రాష్ట్రాలను ఆదేశించే ప్రసక్తి లేదని, రాష్ట్రాలకు దాని విజ్ఞప్తి [illegible] మంత్రి అన్నారు.

22 సంవత్సరాలు పయనించిన పోస్టు కార్డు

హైదరాబాదు, ఏప్రిల్ 25

120 మైళ్ళు ప్రయాణం చేయడానికి అంతే నాందేడ్ నుండి హైదరాబాదు రావడానికి ఒక పోస్టుకార్డుకి సరిగ్గా 22 సంవత్సరాలు పట్టింది.

1951 డిసెంబరు 14న ఈ ఉత్తరం వ్రాయబడింది. అడ్రసు రాసి దక్కాగా పూర్తిగా అడ్రసు కూడా రాయబడి ఉంది. అయితే ఈ ఉత్తరం ఎవరికి చేరే రాయబడిందో ఆయనకి 1973 ఏప్రిల్ 20న అందచేయబడింది. శ్రీ భరత్ కుమార్ జోషి నంబరు 298 హౌస్‌లో అందించబడింది. అది రాయబడింది.

ఈ 22 ఏళ్ళ నుండి ఆయన అడ్రసు మారకపోవడంవల్ల అది ఆయనకే చేరింది.

ఉత్తరంలోని విషయం మాత్రం 22 ఏళ్ళనాటిదే. పోయింది. బి. ఎస్. సి. పరీక్షలో ఫెయిలైన ఒక విద్యార్థి తరపున [illegible] ఈ ఉత్తరం రాసింది.

పార్లమెంటు అధికారాలను సవాలు చేసే సుప్రీంకోర్టు వైఖరి

రాజ్యాంగసవరణల కేసులో తాజా తీర్పుపై శ్రీ రాజేశ్వరరావు వ్యాఖ్య

విజయవాడ, ఏప్రిల్ 25

పార్లమెంట్‌కు, ప్రజలకు పదే పదే సుప్రీంకోర్టు అడ్డువస్తున్నదని, రాజ్యాంగ సవరణల పెనవుకట్టిపై మరోసారి రుజువు చేసిందని, పార్లమెంట్ అత్యున్నతి స్థానాన్ని కాపాడే మార్గాన్ని కనుగొనేందుకు వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలు సమైక్యంగా కృషి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడు కోరారు.

రాజ్యాంగ సవరణలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై శ్రీ రాజేశ్వరరావు వ్యాఖ్యానిస్తూ పై విధంగా పేర్కొన్నారు.

శ్రీ రాజేశ్వరరావు విడుదల చేసిన ప్రకటన పూర్తి పాఠం యీ క్రింది విధంగా వున్నది.

పార్లమెంట్ చేసిన 24వ, 25వ రాజ్యాంగ సవరణలను సుప్రీంకోర్టు తీర్పు ధ్రువీకరించినప్పటికి, అవి పూర్తిగా విజయవంతంగా [illegible] ప్రయోగంగా భావించటానికి వీలులేని పరిమితం చేస్తుంది.

ప్రాథమిక ఆస్తి హక్కును రద్దుచేసే పార్లమెంటు సవరణాధికారం [illegible] వ్యతిరేకమైన కొన్ని సవరణలను [illegible] న్యాయస్థానాల జోక్యం [illegible] యీ ముఖ్యమైన సవరణలు [illegible] మాయమైనాయి. ప్రస్తుతం తోసిపుచ్చబడిన గోలక్‌నాథ్ కేసులో తీర్పు ద్వారా మన రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సవరించటంలో పార్లమెంటుకున్న హక్కును ప్రశ్నించడం సుప్రీంకోర్టు చేసింది. [illegible] ఈ ప్రశ్న ద్వారా మళ్ళీ [illegible] సుప్రీంకోర్టు [illegible] రోహిణి దిక్కుకు తరలించింది.

అభివృద్ధి నిరోధక స్వార్థపర శక్తుల ప్రయోజనాలను కాపాడేందుకు అభివృద్ధి నిరోధక మహా కూటమి 1971 లోక్‌సభ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ యీ కేసు [illegible] పై ప్రజల మద్దతు స్పష్టమైన తీర్పు ఇచ్చారు.

రాజ్యాంగంలోని [illegible] సవరించేందుకు పార్లమెంటుకు గల పరిమిత హక్కును స్పష్టం చేస్తూ ఎన్నికల ద్వారా రాజ్యాంగ సవరణలను పార్లమెంట్ చేసింది. [illegible] ఆస్తి హక్కును పరిమితం చేసేందుకు ప్రజలకు కొంత ఉపశమనం చేసేందుకు కొన్ని ప్రగతిశీల చట్టాలను పార్లమెంటు చేసింది. వీటిని కోర్టు పరిధినుండి పూర్తిగా మినహాయించడం జరిగింది.

ప్రస్తుతం యీ తీర్పు ద్వారా పార్లమెంట్, ప్రజలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు పర్వతమంతటి "రాజ్యాంగం మౌలిక స్వరూపం లేక చట్రంలో మార్పు చేయకుండా" అన్న [illegible] ప్రగతిశీల [illegible] కావాలి చేసుకొని, కొత్త చిక్కు, పార్లమెంట్ రాజ్యాంగ సవరణ హక్కును ప్రశ్నించకుండా మౌలిక స్వరూపంలేక పరిస్థితి ఉత్పన్నం చెయ్యి హక్కును తనదగా క్లెయిం చేసుకుంది. ఈ సమస్యంపై సుప్రీంకోర్టు మన దేశాన్ని గందరగోళంలోకి తోసింది.

ప్రజలచే ఎన్నుకొనబడిన పార్లమెంటు పదే పదే సుప్రీంకోర్టుకు ఒక రకంగానే [illegible] చెప్పవలసివస్తుంది. వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలు ఐక్యమయి, మనదేశంలో పార్లమెంట్ అత్యున్నతి స్థానాన్ని కాపాడే మార్గాన్ని కనుగొనాలి.

అచ్యుతమీనన్ వ్యాఖ్య

కొచ్చిన్, ఏప్రిల్ 25

రాజ్యాంగాన్ని సవరించటంపై పార్లమెంట్ అధికారాన్ని ధ్రువీకరించిందని, ఆమేరకు సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ హర్షం ప్రకటించారు.

కేరళ భూసంస్కరణల చట్టంపై తీర్పు ప్రభావం ఎంతవరకు వుంటుందో అధ్యయనం చేయవలసివుంటుందని శ్రీ మీనన్ అన్నారు.

ఢిల్లీ విద్యుత్ కేంద్రాలలో ప్రమాదంపై దర్యాప్తు

లోక్‌సభలో కె. యల్. రావు సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

నిన్న ఢిల్లీలోని విద్యుత్ కేంద్రాలలో జరిగిన తీవ్రప్రమాదాలకు కారణాలపై దర్యాప్తు జరపడానికి కేంద్ర ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించింది.

ఈ కమిటీ ఒక పదిహేను రోజుల్లో నివేదికను సమర్పిస్తుందని కేంద్ర నీటిపారుదల, విద్యుత్ శాఖ మంత్రి డా॥ కె. ఎల్. రావు ఆ కమిటీ నియామకానికి గురించి లోక్‌సభకు తెలియజేస్తూ అన్నారు.

ఈ ప్రమాదానికి ఎవరిని బాధ్యుల అన్నది తేల్చడంతోపాటు ఇలాంటి ప్రమాదాలు అరికట్టడానికి యంత్రాలను మార్పు చేయవలసిన ప్రమాదాలు తిరిగి జరగకుండా తీసుకోవలసిన చర్యలను కూడా కమిటీ సూచిస్తుందని శ్రీ కె. యల్. రావు తెలిపారు. యంత్రాలలో ఎటువంటి పొరపాట్లు జరిగినప్పటికీ, ఇంతటి ప్రమాదం జరగకుండా చూసేందుకు తగిన సూచనలను ఈ కమిటీ చేస్తుందన్నారు.

నిన్న సాయంత్రం 5-30 గంటలకు ఎ. బి. సి. స్టేషన్లలోని 7 విద్యుచ్ఛక్తి యూనిట్లు ఆకస్మికంగా నిలిచిపోయి, విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిపోయింది.

జిన్నాను ఆర్పిన యంత్రం కాక మరో రెండు యంత్రాలను నెలకొల్పడం జరుగుతుందన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తపరిచారు.

ఢిల్లీలో కొన్ని ప్రాంతాలకు బ్రాతా మండి విద్యుచ్ఛక్తి సరఫరా చేయటం జరిగింది.

కొత్తగా నెలకొల్పిన యంత్రము, బ్రాతా పవర్‌హౌస్ కలిసి 150 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా జరిగింది. నగరానికి మొత్తం 250 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరం ఉంటుందన్నారు.

కేంద్ర స్థాయిలో విద్యుత్ చట్టం

శ్రీ కె. యల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

కాంకరెంట్ జాబితాలోని విద్యుత్ చట్టాలు, విద్యుత్ సరఫరా చట్టాలను పునర్వ్యవస్థీకరించటానికి వచ్చే పార్లమెంటు సమావేశంలో కేంద్ర చట్టం ఒకటి ప్రవేశపెట్టడం జరుగవచ్చునని నేడు లోక్‌సభలో ఇరిగేషన్, విద్యుత్ శాఖా మంత్రి శ్రీ కె. యల్. రావు వెల్లడించారు.

విద్యుత్ ఉత్పత్తి పెరుగుదలకు కేంద్రం రాష్ట్రాలకు తోడ్పాటు సహాయపడగలదని [illegible] విషయం కూడా నిర్వహణ నిర్వహించగలదని ఆయన అన్నారు.

మంగళూరు మరణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆన్ రిఫైనరీ [illegible] ప్రమాదం జరిగిన మంగళూరులో [illegible] ఒకరు చనిపోయారు. అందులోని విషవాయువు పీల్చి మరణానికి కారణమని తెలుస్తోంది. ఈ ప్రమాదం ఉత్తర్వుల ప్రకారం నిన్న రాత్రి జరిగింది. నీళ్ళపైపు మార్పుచేసే నిమిత్తం పనిచేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

అంతర్జాతీయ ఉపగ్రహ కమ్యూనికేషన్ వ్యవస్థలో భారత్ : సోవియట్‌తో ప్రాథమిక చర్చలు

జరిగినట్లు లోక్‌సభలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

అంతర్జాతీయ ఉపగ్రహ కమ్యూనికేషన్ వ్యవస్థలో భారత్ పాల్గొనేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభకు తెలియజేశారు.

ఈ సంవత్సరం సోవియట్ యూనియన్ దేశాలు ప్రారంభించనున్న అంతర్జాతీయ కమ్యూనికేషన్ వ్యవస్థలో పాల్గొనటం పై సోవియట్‌తో [illegible] శ్రీ యం. యస్. పంజీవరావు ప్రశ్నించగా కొన్ని ప్రాథమిక సంభాషణలు జరిగాయని ఆమె అన్నారు.

ఈ వ్యవస్థను సంబంధించిన సాంకేతిక వివరాలు తెలియచేయబడిన తర్వాత మరింత పరిశీలన జరుగుతుంది. ఈ సమాచారం అందిన తర్వాత తీసుకోవలసిన చర్యను గురించి నిర్ణయం జరుగుతుందని ఆమె అన్నారు.

అంజుమన్ తరఖీ ఉర్దూ కార్యకర్తలకు శ్రీ లాహోటి విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 25

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలకు [illegible] కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నదృష్ట్యా స్కూళ్ళు, జూనియర్ కాలేజీల్లో ఉర్దూ మీడియం తరగతులు ప్రారంభించే విషయమై [illegible] చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ అంజుమన్ తరఖీ ఉర్దూ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ [illegible] లాహోటి ఒక ప్రకటనలో కోరారు.

దీనికి సంబంధించిన ఉర్దూ అభిమానులు, ఆంధ్రలో వివిధ జిల్లాలలో ఈ రంగంలో పనిచేస్తున్నవారు ముఖ్యంగా అంజుమన్ తరఖీ ఉర్దూ స్థానిక శాఖల కార్యకర్తలు తగు [illegible] దరఖాస్తులను పెట్టించి [illegible] మరికొన్ని దరఖాస్తులు [illegible] వెంటనే చేయాలని ఆయన కోరారు.

ఈ విషయమై తరఖీ ఉర్దూ [illegible] రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్తులు, [illegible] ఉర్దూ [illegible] పంపించారని శ్రీ [illegible] లాహోటి ఆ ప్రకటనలో తెలిపారు.

సుప్రీంకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ రే

రాష్ట్రపతి నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ అజిత్‌నాథ్ రే ను రాష్ట్రపతి నేడు నియమించారు.

భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎ. ఎన్. రే రేపటినుండి నియమించబడుతున్నట్లు అధికారికంగా తెలిపింది. నేడు రిటైరైన శ్రీ ఎస్. ఎం. సిక్రి స్థానంలో శ్రీ రే నియమింపబడుతున్నారు.

న్యాయమూర్తుల అత్యున్నతమైన ఈ పదవికి నియామకంలో సీనియారిటీని పాటించే సాంప్రదాయాన్ని ఈసారి అనుసరించలేదు. ఈ విధంగా [illegible] పెట్టడం ఇదే ప్రథమం.

సీనియర్లు ముగ్గురున్నారు. [illegible] జస్టిస్ షెలాట్, జస్టిస్ హెగ్డే, జస్టిస్ గ్రోవర్లు. సీనియర్ [illegible] 1977 జనవరి 20 వరకు జస్టిస్ రే పదవిలో కొనసాగవచ్చు. అప్పటికి ఆయన రిటైర్‌మెంట్ వయసు వస్తుంది. [illegible] తరువాత సీనియారిటీ జస్టిస్ షెలాట్ ఈ జూలై 16న రిటైర్ కావలసివుంది. జస్టిస్ హెగ్డే వచ్చే సంవత్సరం జూన్ 11 వరకు పదవిలో ఉంటారు. జస్టిస్ గ్రోవర్ 1977 ఫిబ్రవరి [illegible] రిటైరౌతారు.

ఉద్యోగితొలగింపులో జాప్యం

లోక్‌సభలో ఆగ్రహం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

తపాలా మంత్రిత్వశాఖ అధికారి శ్రీ ఎస్. పి. ముకర్జీని న్యాయవిరుద్ధమైన ఉద్యోగం నుంచి తొలగించటంలో జాప్యంపట్ల లోక్‌సభలో అప్పటి సమాచారశాఖ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం తెలియజేశారు. అయితే, లోక్‌సభ సభ్యులు ఆయనను నమ్మదగిన వ్యక్తిగా లేరని అన్నారు. 50 నిముషాలపాటు తీవ్రవాగ్వాదం జరిగింది. ఇతను ఎక్కడ పనిచేస్తున్నాడని వాయిదా ఆఫ్ ఆర్డర్ ప్రతిపాదించారు.

ఈ అధికారిని తొలగించాలని ఇదివరలో లోక్‌సభ కోరింది. అయితే ఈ విషయం [illegible] లోక్‌సభలో ఆగ్రహం [illegible]

నిజాంబాద్ వద్ద బందిపోటు ముఠా పట్టివేత

నిజాంబాద్, ఏప్రిల్ 25

[illegible] బందిపోటు ముఠాను స్థానిక పోలీసులు [illegible] పట్టుకున్నారు. 21 వేల రూపాయల విలువైన బంగారం వెండి వస్తువులు స్వాధీనపర్చుకున్నారు. ఆర్మూర్ ఎస్సై ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. మోహనరెడ్డి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

[illegible]
నేను ఇప్పటి వరకు [illegible] సుమారు 4 [illegible]
[illegible]
సారద
[illegible]

యాజమాన్యంలో కార్మికులకు ప్రాతినిధ్యం

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

పారిశ్రామిక ఉత్పత్తి పెంపొందాలంటే మేనేజ్‌మెంట్‌లో కార్మికులకు ప్రాతినిధ్యం యివ్వవలసిన అవసరం వున్నదని అనేక మంది కాంగ్రెస్ సభ్యులు నేడిక్కడ సూచించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ వారు పై విధంగా సూచించారు.

ఒక పరిశ్రమలో ఒకే యూనియన్ వుండాలని, మేనేజ్‌మెంట్లు నిలబెట్టే యూనియన్లను ప్రోత్సహించరాదని కూడా సభ్యులుకోరారు.

దేశంలో అనేక రాజకీయపార్టీలున్నప్పుడు అనేక యూనియన్లు వుండడంకూడా అనివార్యమని పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక పరిశ్రమలో ఒకే యూనియన్ వుండడం సాధ్యంకాదని ఆయన అభిప్రాయపడ్డారు.

డైరెక్టర్ల బోర్డులో కార్మికులను చేర్చుకున్నంత మాత్రాన్నే ప్రయోజనం వుండదని, నిర్ణయాలు తీసుకొనే యంత్రాంగంలో వారికి ప్రాతినిధ్యం వుండాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

కార్మికుల ప్రాతినిధ్యం సమస్యపై ప్రభుత్వం ప్రత్యామ్నాయ పథకాలను రూపొందించాలని, అలాచేస్తే పరిశ్రమలు తమకు వచ్చిన పథకాన్ని అమలుపరుస్తాయని సూచించారు.

పశ్చిమ జర్మనీలో లాగా పరిశ్రమల్లో కార్మికులను వాటాదార్లుగా తీసుకోవాలని శ్రీ ఎ. ఎన్ గాడ్గిల్ ప్రతిపాదించారు.

డైరెక్టర్ల బోర్డులో 25 శాతం స్థానాలు కార్మికులకు యివ్వాలని శ్రీ బూటాసింగ్ సూచించారు.

శ్రీయుతులు సి. ఎం. స్టీఫెన్, ఎన్. సి. పరాశర్, ఆర్. పి. యాదవ్, బి. కె. దాస్ చౌదరి ప్రభృతులు కూడా చర్చలో పాల్గొన్నారు.

దిండిగల్‌లో 16 మంది నామినేషన్లు

మధురై, ఏప్రిల్ 24

దిండిగల్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉప ఎన్నికలలో పోటీ చేయటానికి మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ శంకరయ్యతో సహా ముగ్గురు నేడు నామినేషన్లను దాఖలు చేశారు.

శ్రీ సి పాండిఅంబలం (డి. ఎం. కె రమ్మీ.) శ్రీ టి ఎ. అంగన్న చెట్టి (ఇండిపెండెంటు)లు నేడు నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేయటానికి రేపు చివర తేదీ.

వీరితో యింతవరకు మొత్తం 16 మంది నామినేషన్లు దాఖలు చేశారు

ఆంధ్ర వ్యవసాయశాఖ

ఆంధ్రప్రదేశ్ – ఒంగోలు

టెండరు నోటీసు

ఒంగోలు డివిజన్‌లోని రైల్వేస్టేషన్‌లనుండి వ్యవసాయ డిపోలకు మరియు వ్యవసాయ డిపోలనుండి రైల్వేస్టేషన్‌లకు రసాయనిక ఎరువులు, విత్తనములు వగైరా కాంట్రాక్టు పద్ధతిమీద 1-5-73 నుండి 31-3-74 వరకు ఆర్థిక సంవత్సరములో తోలుటకు సీలు వేసిన టెండర్లు కోరడమైనది. సీలువేసిన టెండరు 10-5-73 సాయంత్రము 3 గంటలకు తీసుకొనబడును, మరియు అదే రోజు సాయంత్రం 10-5-73 సాయంత్రం 4 గంటలకు తెరువబడును. టెండర్లు వచ్చినవారు సీలువేసిన టెండర్ల తెరచు సమయమందు హాజరు కాదలచినవారు హాజరు కావచ్చును. టెండరు ఫారములు కావలసినవారు "XXV అగ్రికల్చర్-అగ్రికల్చరల్ రిసెర్చ్-మిస్‌లేనియస్" క్రింద రు. 2.00 పై. "XII ఎ.సేల్స్‌టాక్స్ జనరల్ టాక్సులు" క్రింద రు. 0-07 పైసలను ప్రభుత్వ ట్రెజరీలో చెల్లించి చలానాలు శ్రీ గుంటూరు వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ గారి కార్యాలయంలో యిచ్చి టెండరు ఫారములు పంపబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

ఎ. గోపాలకృష్ణమూర్తి,
వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్, ఒంగోలు.

పశువుల వేలం నోటీసు

బనవాసి ప్రభుత్వ పశువుల ఫారముకు చెందిన యెద్దులు, కోడెలు, ఆవులు, ఆవుదూడలు, ముర్రాజాతి గేదెలు, పడలు, మొదలు 50 పశువులు 15-5-73 తారీకున బనవాసి ప్రభుత్వ పశువుల ఫారం ఆవరణలో బహిరంగముగా వేలం వేయబడును.

నిబంధనలు: వేలంలో పాల్గొనువారు ముందుగా రు. 100/-లు నూరు రూపాయలు ధరావతు చెల్లించి పాల్గొనవలయును. వేలంలో గెలుపొందనివారికి తమయొక్క ధరావతు వేలం ముగిసిన వెంటనే యివ్వబడును. వేలంలో గెలుపొందినవారు పూర్తి పైకంతోసహా రూపాయకు 8 పైసలు చొప్పున సేల్సుటాక్సు అదనముగా చెల్లించి తమయొక్క పశువులను వెంటనే తీసుకొనిపోవలయును. ఇతర విషయములు ఈ క్రింది చిరునామానుండి తెలుసుకొనవచ్చును. వేలము మార్చుటకుగాని, నిలుపుదల చేయుటకుగాని, కారణములు సూచించకనే సూపరింటెండెంటు వారికి పూర్తి అధికారము కలదు.

(సం) యం. యల్. యన్. కౌసల్యా రావు
సూపరింటెండెంటు,
కేంద్ర పశుసంతతి పరిశోధనా కేంద్రము,
ప్రభుత్వ పశువుల ఫారం ([illegible]),
(వయా) ఎమ్మిగనూరు - కర్నూలుజిల్లా.

అమ్మకపు నోటీసు

(III వ పిలుపు)

ఈ క్రింది షెడ్యూలులో తెలియజేయబడిన మెస్సర్స్ సిండికేట్ కన్‌స్ట్రక్షన్స్ బెంగుళూరువారిచే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు తాకట్టుపెట్టబడిన మెషినరీ బహిరంగ వేలంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) యస్. హెచ్. డివిజన్, గుంటూరు వారిచే కృష్ణాజిల్లా వీరవల్లిలో (గన్నవరం తాలూకా) ప్రభుత్వంచే చెల్లించబడిన అడ్వాన్సులో కొంత రాబట్టుకొనుటకు 25-5-1973 ఉదయం 11 గంటలకు అమ్మబడును. మెషినరీ వీరవల్లిలో ఉన్నది. ఆఫీసు పనిచేయు ఏ తేదీనైనా పరిశీలించుకొనవచ్చును.

అమ్మకపునోటీసు నిబంధనలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్. & బి.) యస్. హెచ్. డివిజన్ గుంటూరువారి నుండి పనిచేసే ఏరోజునైనా పొందవచ్చును.

వ. నెం.	మెషినరీ వివరాలు
1.	స్టాండర్డ్ హాట్‌మిక్స్ మిక్స్‌ప్లాంట్ గంటకు 15 నుండి 20 టన్నుల కెపాసిటీ.
2.	లోకొమొటివ్ జనరేటర్ పవర్ సెటు యస్. యస్. యస్. 3 కెపాసిటీ గంటకు 140 టన్నుల కెపాసిటీ.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. & బి.
యస్. హెచ్. డివిజన్, గుంటూరు

"చట్టబద్ధమైన అభివృద్ధి బోర్డు"

భాట్టం సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 24

రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన ప్రాంతాలకు చట్టబద్ధమైన అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం వున్నదని రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడిక్కడ పత్రికా సమావేశంలో సూచించారు.

వెనుకబడిన ప్రాంత ప్రజల ప్రయోజనాలను కాపాడే నిమిత్తం ఆ బోర్డుకు అన్ని అధికారాలు, వనరులు కల్పించాలని ఆయన కోరారు.

న్యాయమైన పద్ధతిలో సమానతా ప్రాతిపదికపై ఉపాధి సౌకర్యాలు చూపించేందుకు ముల్కీ కాక తదితర పద్ధతులను రూపొందించాలని, ముల్కీ నిబంధనలతో మాత్రమే కాని, అవి లేకుండా మాత్రమే కాని ఉద్యోగ సమస్యను ఎవరూ పరిష్కరించజాలరన్న విషయాన్ని విస్మరించరాదని హెచ్చరించారు.

ఉద్యోగాలకు సంబంధించి ఉభయ ప్రాంత ప్రజలమధ్య ఏర్పడిన వైషమ్యాన్ని వేర్పాటు ధోరణులను ప్రేరేపించడానికి వినియోగపెట్టుకోరాదని విజ్ఞప్తి చేశారు.

ముల్కీ నిబంధనలవల్ల కొద్ది మంది తెలంగాణా ప్రాంత ప్రజలకు మాత్రమే ఉపాధి సౌకర్యాలు లభ్యమవుతాయని, అలాగే వాటిని రద్దు చేయడంవల్ల కొద్ది మంది ఆంధ్రప్రాంత ప్రజలకు మాత్రమే అదనపు ఉపాధి సౌకర్యాలు లభిస్తాయని ఆయన అన్నారు.

ఢిల్లీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల రాజధాని నగరం అంధకార బంధురమైంది. ఢిల్లీ నగరానికి ప్రధానంగా విద్యుత్ సరఫరా చేసే బాదర్‌పూర్ లైన్‌లో నేటి సాయంత్రం ఆకస్మికంగా లోపం ఏర్పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

విద్యుత్‌లైన్ ఎర్త్ అవడంవల్ల ఈ ఘటన జరిగిందని అధికారవర్గాలు తెలియజేశాయి. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతున్నది. కేంద్ర జలవిద్యుత్‌శాఖమంత్రి డా. కె. యల్. రావు, యితర సీనియర్ అధికారులు హుటాహుటిని ప్రమాదంజరిగిన ప్రాంతానికి వెళ్ళారు.

ఢిల్లీ విద్యుత్ సరఫరా సంస్థ క్రింద గల అన్ని విద్యుత్ కేంద్రాలు పనిచేయకుండా నిలిచిపోయాయి.

రాత్రి 10-30 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగింది.

రాజధానిలో వివిధ వార్తా సంస్థలకు, వార్తా పత్రికలకు మూడు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

కోటా అణు విద్యుత్ కేంద్రంలో తిరిగి ఉత్పత్తి ప్రారంభం

జైపూర్, ఏప్రిల్ 24

కోటా వద్దగల రాజస్థాన్ అణు విద్యుత్కేంద్రం నేటి సాయంత్రం నాలుగు గంటలనుండి తిరిగి ఉత్పత్తి ప్రారంభించింది.

ఇది మధ్యాహ్నం 1.45 గంటలకు ఉత్పత్తిని ప్రారంభించి కొన్ని నిమిషాల తరువాత స్తంభించిపోయింది. ఏప్రిల్ 22 మధ్యరాత్రి అకస్మాత్తుగా నిలిచిపోయిన ఈ కేంద్రంలో ఉత్పత్తి తిరిగి ప్రారంభమైనందువల్ల రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం తొలగిపోగలదని రాష్ట్ర విద్యుత్ బోర్డు చైర్మన్ శ్రీ ఎ. కె. రాయ్ అన్నారు.

కోటా, జైపూర్‌లలో పారిశ్రామిక సంస్థలకు విద్యుత్ సరఫరా నేటినుండి పూర్తిగా నిలిపివేయబడిందని పత్రికలవారితో ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్ అన్నారు.

రాష్ట్రంలోని మూడు సిమెంటు ఫ్యాక్టరీలకు విద్యుత్ సరఫరాలేదనిఆయనఅన్నారు.

సిటీ బస్సుల సంఖ్యను పెంచాల్సిన ఆవశ్యకత

విజయవాడ, ఏప్రిల్ 24

ప్రయాణీకుల రద్దీ పెరిగిన కారణంగా విజయవాడలో సిటీ బస్సుల సంఖ్యను పెంచవలసిన అవసరమున్నదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

దాదాపు అన్నిరూట్లలోనూ ప్రయాణీకుల రద్దీ పెరిగింది. ఇటీవల కొంతకాలంగా సిటీ బస్సులలో ఓవర్‌లోడ్ చేయకుండా నడుపుతున్నారు. అధికారులుకూడా గట్టిగా వ్యవహరిస్తున్నందువలన ఓవర్‌లోడ్ చేయడం జరగడంలేదు. గతంలో సిటీ బస్సులలో గాలి వెళ్ళుకొనడానికికూడా అవకాశం వుండేదికాదు.

ప్రతి స్టాప్‌లోనూ ఏ నిమిషంలో చూసినా 20 నుండి 30 మంది సిటీ బస్సులలో ఖాళీ దొరకక నిలబడిపోతున్నారు. అందులోనూ ఉదయం 9 గంటలనుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటలనుండి రాత్రి 10 గంటలవరకు రద్దీ చాల ఎక్కువగా ఉంటున్నది.

అందుచేత ప్రయాణీకులు అనుభవిస్తున్న యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని సిటీ బస్సుల సంఖ్య పెంచడానికి అధికారులు చర్యలు తీసుకొనవలసిన అవసరంవున్నది. (వి. వి.)

సర్దుబాట్లకు తెలంగాణా ప్రజలు సిద్ధమే

పత్రికా గోష్ఠిలో మాజీమంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 24

రాష్ట్ర సమైక్యత పరిరక్షణ కొరకు సర్దుబాట్లకు తెలంగాణా ప్రజలు సిద్ధంగా ఉన్నారని నేటి సాయంత్రం యిక్కడ పత్రికా గోష్ఠిలో మాజీ సహకార మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి తెలిపారు.

హైదరాబాద్‌నగరంలో రెండవ తరగతి పౌరులుగా జీవిస్తున్నామనే అభిప్రాయం ఆంధ్ర ప్రాంతం ప్రజలలో వున్నది. కాని ప్రధాని పంచసూత్ర పథకం వచ్చిన అనంతరం రెండవ తరగతి పౌరులు అనడానికి ఆస్కారంలేదని, ఏమైనా అభిప్రాయ భేదాలుంటే చర్చలద్వారా పరిష్కరించుకొనడం శ్రేయస్కరమని ఆయన అన్నారు.

ముల్కీ తదితర సమస్యలపై తుది పరిష్కారం జరగాలి. ఆ పరిష్కారం రాజకీయ పరమైనదిగాను, ఉభయ ప్రాంతాల ప్రజల ప్రయోజనాలకు నష్టదాయకం కానిదిగాను ఉండాలి. ఎప్పటికో ఒకసారి ఆందోళనను ప్రేరేపించడానికి రాజకీయ నాయకులకు అవకాశం యివ్వనటువంటిదిగా ఆ పరిష్కారం ఉండాలని ఆయన తెలియజేశారు.

సమైక్య రాష్ట్రంలోనే అభ్యుదయ సంస్కరణలు అమలు జరపడంగాని, రాష్ట్రాభివృద్ధిగాని సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సరైన పథకాలను రూపొందించాలి. వెనుకబడిన ప్రాంతమంటే ఒక్క తెలంగాణా అని మాత్రమే కాదు. ఆంధ్రప్రాంతంలో కూడ వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. వెనుకబడిన ప్రాంతాలు ఎక్కడఉన్నా వాటి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం ద్వారానే నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి వీలు అవుతుంది. అందుకొరకు కృషి చేయాలని తెలిపారు.

సిటీ బస్సుల సమస్య

నేటి ఉదయం తనను కలుసుకొన్న ఒక ప్రతినిధివర్గానికి శ్రీ ప్రభాకరరెడ్డి సమాధానమిస్తూ సిటీ బస్సులను జాతీయం చేయడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకొన్నదని, అయితే ఆ నిర్ణయాన్ని ప్రకటించి అమలు జరుపుదామనుకొనే దశలో [illegible] మంత్రివర్గం రద్దై రాష్ట్రపతిపాలన రావడం జరిగిందని అన్నారు.

శ్రీ ప్రభాకరరెడ్డి నిన్న నూజివీడు, గుడివాడలలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశాలలో రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాల్సిన ఆవశ్యకతను గురించి ప్రసంగించారు.

గుడివాడలో వేర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించినవారిని కలుసుకొని వారి అభిప్రాయాలను తెలుసుకొన్నారు.

నేటి ఉదయం స్థానిక శాసన సభ్యులు శ్రీ ఆసిఫ్ పాషా నివాసగృహంలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.

ఈ సమావేశంలో శాసన సభ్యులు శ్రీ దమ్మాలపాటి రామారావు, శ్రీమతి సరోజినీ ఆనందబాయి, న్యాయవాది శ్రీ వెలిగేటి రామయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

తరువాత శాసనసభ్యురాలు శ్రీమతి సరోజినీ ఆనందబాయి యింట్లో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ ప్రభాకరరెడ్డి ప్రసంగించారు.

విజయవాడలో కొందరు వేర్పాటువాదులతో ఆయన చర్చలు జరిపారు. కొందరు విద్యార్థులతో కూడా చర్చలు జరిపారు.

తాను ఆంధ్ర ప్రాంతం ప్రజల అభిప్రాయాలను, మనోభావాలను తెలుసుకొనడానికే ఆంధ్ర ప్రాంతంలో పర్యటిస్తున్నానని తిరిగి మళ్ళీ కొన్ని రోజులలో ఆంధ్ర ప్రాంతానికి వస్తానని ఆయన విశాలాంధ్ర విలేకరితో అన్నారు

తాను 1969 నుండి సమైక్యతా వాదిగానే ఉన్నానని, సమైక్య రాష్ట్రంలోనే పేద వర్గాల ప్రయోజనాలు నెరవేరుతాయని విశ్వసిస్తున్నానని తెలిపారు.

శ్రీమతి సరోజినీ ఆనందబాయి ప్రకటన

పేదప్రజల అభివృద్ధికి తోడ్పడే అభ్యుదయకర విధానాలను అమలుపరచడం సమైక్య రాష్ట్రంలోనే సాధ్యమవుతుందని గన్నవరం శాసనసభ్యురాలు శ్రీమతి సరోజినీ ఆనందబాయి విశాలాంధ్ర విలేకరికి తెలియజేశారు.

రాష్ట్రాలు అనేవి భాషాప్రాతిపదికపైననే ఉండాలిగాని మరోవిధంగా ఉండడానికి వీలులేదని ఆమె చెప్పారు

ఏమైనా సమస్యలుంటే చర్చలద్వారా పరిష్కరించుకోవాలిగాని రాష్ట్రాన్ని విభజించాలని ఆందోళన సాగించడం శ్రేయస్కరంకాదని తెలిపారు

మైసూరు కాంగ్రెస్ శాసనసభాపార్టీ ఎన్నికల వాయిదా

బెంగుళూరు, ఏప్రిల్ 24

రేపు జరుగనున్న మైసూరు కాంగ్రెస్ శాసన సభా పార్టీ డిప్యూటీ నాయకుని ఎన్నిక మే ఉత్తరార్థానికి వాయిదా పడింది. శాసనసభాపార్టీ ఆఫీసు బేరర్ల ఎన్నికలు కూడా అప్పుడే జరుగుతాయి

గత రాత్రి శాసనసభా పార్టీ సమావేశమై ఏకగ్రీవంగా ఈ నిర్ణయం చేసింది

సభ్యుల ద్వారా ఎన్నిక కావలసిన 17 స్థానాల పట్ల ఏకాభిప్రాయం లేనందువల్ల ఎన్నికలు వాయిదా వేయవలసి వచ్చింది. ఈ 17 స్థానాలకు 88 మంది పోటీ చేయదలచుకున్నారు.

డిప్యూటీ నాయకుని పదవికి కూడా ముగ్గురు మంత్రులతోసహా ఆరుగురు పోటీకి దిగారు. వీరు పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ చెన్నబసప్ప, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సిద్ధవీరప్ప, మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ బసవలింగప్పలు వున్నారు.

మంత్రులలో ఎవరినైనా ఎన్నుకొని ఉప సంహరించుకోవాల్సిందిగా కోరాలని నేటి సమావేశంలో పాల్గొన్న సభ్యులలో 10 శాతం మంది ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సుకు చెప్పారు

ఎన్నికలు అనివార్యమైతే మంత్రులలో ఒకరిని పోటీకి ఎన్నిక చేస్తానని శ్రీ దేవరాజ్ ఉర్సు చెప్పినట్లు తెలుస్తున్నది.

"రాష్ట్ర విభజనే పరిష్కారమంట"

—డా. చెన్నారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 24

ముల్కీ సమస్యకు రాష్ట్ర విభజన మినహా మరేది పరిష్కారం కాదని" వేర్పాటు వాద తెలంగాణా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ చెన్నారెడ్డి నేడిక్కడ అన్నారు.

రాష్ట్రవిభజన అనివార్యంగా జరుగవచ్చును అన్నారు. అయితే ప్రధానమంత్రి కూడా రాష్ట్ర విభజనను తిరస్కరించలేదని అలి కాటేజ్‌లో గత రాత్రి వేర్పాటువాదులసమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన వేర్పాటువాద కాంగ్రెస్ లెజిస్లేటర్ల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తాను భావిస్తున్నానని చెప్పారు. మే మొదటి వారంలో జరుగనున్న ఆంధ్రప్రాంత వేర్పాటువాద కాంగ్రెస్ నాయకుల సమావేశం ఫలితాలకై ఎదురు చూస్తున్నానని అన్నారు.

కాఫీ, టీ, రబ్బరు తోటల ఉద్యోగుల వేతనాలు పెంపు

బెంగుళూరు, ఏప్రిల్ 24

మైసూరు రాష్ట్రంలోని కాఫీ, టీ, రబ్బరు, యాలకుల తోటలలో పనిచేసే 3 వేల మంది ఉద్యోగులకు నెలకు రు. 40 నుండి రు. 130 ల వరకు అదనంగా వేతనాలు లభిస్తాయి. 1973 జనవరి 1 వ తేదీనుండి వీరికి అదనపు వేతనాలు లభిస్తాయి.

ఉద్యోగ ప్రతినిధులు, తోటల యజమానుల ప్రతినిధుల మధ్య నేడు ఒక ఒడంబడిక కుదిరింది. ఒప్పందం మూడు సంవత్సరాలపాటు అమలులో వుంటుంది.

ఒప్పందం ప్రకారం మూడు లేక అంతకన్న ఎక్కువ సంవత్సరాలు సర్వీసు గల ఉద్యోగులందరికి అదనంగా ఒక ఇంక్రిమెంటు లభిస్తుంది. పదవీ విరమణ వయస్సును 55 సంవత్సరాలనుండి 58 సంవత్సరాలకు పెంచడం జరిగింది.

టోకియో విముక్తి

కాంబోడియా విముక్తి దళాల విజయం

నాంపెన్, ఏప్రిల్ 25

కాంబోడియా దక్షిణ ప్రాంత రాజధాని నగరం టాకియోను విముక్తి దళాలు స్వాధీనం చేసుకున్నాయి

ఏప్రిల్ 19 వ తేదీన విముక్తి యోధులు టాకియోను స్వాధీనంచేసుకున్నట్లుసిహనౌక్ ప్రభుత్వ సమాచారశాఖ ప్రకటించిందని హానోయ్ రేడియో తెలిపింది.

ఈ నగర రక్షక దళాన్ని పూర్తిగా తుడిచి పెట్టడం జరిగిందని ఆ ప్రకటనలో తెలిపారు.

రాజధాని నాంపెన్ చుట్టూ ప్రక్కల అమెరికా బి-52 విమానాలు పెద్ద ఎత్తున బాంబులు వేశాయి మూడు గంటలవ్యవధిలో యీ విమానాలు 1200 టన్నుల బాంబులు వేశాయి. రెండవ ప్రపంచ యుద్ధం సందర్భంగా బెర్లిన్‌పై ఒక రోజు రాత్రివేసిన బాంబుల కన్నా యివి ఆరురెట్లు ఎక్కువ. మొత్తం కాంబోడియా యుద్ధంలో యింత పెద్దఎత్తున బాంబులు వేయడం యిదే ప్రథమం

బాంబుదాడుల సహాయంతో నాంపెన్ రక్షణ వలయాన్ని ఛేదించుకొచ్చిన విముక్తి యోధులను వెనక్కికొట్టేందుకు లాన్‌నాల్ ప్రభుత్వ దళాలు ప్రయత్నిస్తున్నాయి.

సోమవారంనాటి సీమరీస్ పట్టణాన్ని లాన్‌నాల్ సైన్యాలు తిరిగి ఆక్రమించుకుని నాంపెన్‌కు 20 కిలోమీటర్ల దూరంలో వున్న కాంటెట్ వైపుకు వెళుతున్నట్లు సైనిక వర్గాలు చెప్పాయి

రాష్ట్రస్థాయి ఆహార కమిటీ ఏర్పాటు

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ ప్రకటన

బెంగుళూరు, ఏప్రిల్ 24

ఆహారధాన్యాల టోకు వ్యాపార స్వాధీన విధానాన్ని విజయవంతం చేయటానికి రాష్ట్ర స్థాయిలో అఖిలపక్ష ఆహార కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ నేడు రాష్ట్ర శాసనమండలిలో తెలియజేశారు.

ధరల పెరుగుదలపై ఆయన ఒక ప్రకటన చేస్తూ నిత్యజీవితావసర వస్తువుల ధరల పెరుగుదలను ప్రభుత్వ వాణిజ్యం ద్వారా మాత్రమే అరికట్టగలమని తెలియజేశారు.

ధరలను నిరోధించటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. రైతులు తమ వద్దగల మిగులు ధాన్యాలను అమ్మకం చేయటానికి యిష్టపడేటట్లుగా, వారికి గిట్టుబాటు ధరలను నిర్ణయించాలని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు

ఇండిపెండెంటు సభ్యుని సస్పెన్షన్

మైసూరు శాసన సభనుండి ఇండిపెండెంటు సభ్యులు శ్రీ యస్. బంగారప్పను నేడు రెండు రోజులపాటు సస్పెండు చేశారు. స్పీకరు ఆదేశాలను ధిక్కరించినందుకు ఆయనను సస్పెండు చేయడం జరిగింది.

శ్రీ బంగారప్పను సస్పెండు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రతిపక్ష సభ్యుల తీవ్ర అభ్యంతరాలమధ్య సభ ఆమోదించింది.

సభలో ముఖ్యమంత్రి లేకపోవటంపట్ల శ్రీ బంగారప్ప, మరికొంతమంది ప్రతిపక్ష సభ్యులు, అభ్యంతరం తెలియజేయటంతో ఈ గందరగోళం ప్రారంభమైంది. శ్రీ బంగారప్ప పదే పదే అభ్యంతరాలు తెలియజేశారు. ఈ సమయంలో స్పీకర్ జోక్యం చేసుకొని ప్రశాంతంగా వుండవలసిందిగాను, కూర్చోవలసిందిగాను శ్రీ బంగారప్పను కోరారు. లేకపోయినట్లయితే సభనుండి సభ్యుని ఉపసంహరించుకోవలసి వస్తుందని హెచ్చరించారు

ఇంతలో ముఖ్యమంత్రి సభలో ప్రవేశించారు. శాసన మండలిలో కార్యక్రమాల వత్తిడివల్ల సభకు రాలేకపోయానని, శాసనసభను అగౌరవ పరచాలనే ఉద్దేశ్యం లేదని అన్నారు.

ఇ.సి.ఐ.యల్ ఉద్యోగులచే రు. 72,200లు రక్షణనిధికి విరాళం

హైదరాబాద్, ఏప్రిల్ 23

అణుశక్తి కమిషన్ చైర్మన్ పిలుపు నందుకుని ఇ. సి. ఐ. యల్ ఉద్యోగులు 1971 డిసెంబర్ 19, 26 వ తేదీల్లో సెలవు రోజుల్లో పనిచేసి ఆ మొత్తం రక్షణనిధికి ఇచ్చారు. వారు తమకు వచ్చిన మొత్తం ఓవర్‌టైం వేతనం రు. 72,200లు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో రక్షణ నిధి ఖాతాలో జమ కట్టారు.

జౌళిపరిశ్రమ ఎగుమతులు 40 శాతం పెరుగుదల

బొంబాయి, ఏప్రిల్ 24

భారత జౌళి పరిశ్రమ ఎగుమతులు 1972 లో 40 శాతం పెరిగాయని మిలు యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యస్. ఆర్. దామని నేడిక్కడ తెలియజేశారు

1971 లో ఈ పరిశ్రమ ఎగుమతులు రు. 109 కోట్లు కాగా 1972 లో అవి రు. 153 కోట్లకు పెరిగాయి.

అసోసియేషన్ వార్షిక సమావేశంలో శ్రీ దామని మాట్లాడుతూ పై విధంగా తెలియజేశారు.

1973 లో జౌళి వస్త్రాల ఎగుమతులు పెరగటానికి మంచి అవకాశాలున్నాయని తెలియజేశారు 1973 లో రు. 165 కోట్ల విదేశమారక ద్రవ్యాన్ని సంపాదించాలన్నది పరిశ్రమ లక్ష్యమని అన్నారు.

ఈ సంవత్సరం మొదటి మూడు నెలలలోనే రు. 44 కోట్ల విలువగల వస్త్రాలను ఎగుమతి చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సంవత్సరం జపాన్‌కు వస్త్రాలను ఎగుమతి చేయడం మరో విశేషమని అన్నారు.

డి. యం. కె. కు మునిసిపల్ కౌన్సిలర్ల రాజీనామా

చెంగల్‌పట్, ఏప్రిల్ 24

చెంగల్‌పేట్ మునిసిపాలిటీకి చెందిన ముగ్గురు డి. యం. కె. సభ్యులు నేడు పార్టీకి రాజీనామా చేశారు

వారు తమ నిర్ణయాన్ని ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు

పి. వి. నరసింహారావు ఢిల్లీ పయనం

హైదరాబాద్, ఏప్రిల్ 24

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి రాత్రి యిక్కడ నుండి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

నేటి వుదయం శాసనమండలి అధ్యక్షులు శ్రీ కోట రామస్వామి ఢిల్లీ వెళ్ళారు.

రు. 1 కోటితో వెనుకబడిన వర్గాల సంక్షేమ పథకం

కృష్ణాజిల్లా కలెక్టరుచే అమలుజరుపడానికి యత్నాలు

విజయవాడ, ఏప్రిల్ 25

ప్రస్తుత యేడాదిలో కృష్ణాజిల్లాలోని షెడ్యూలు కులాలు, జాతులు, మహిళల, బాలల అభివృద్ధి కొరకు ఒక కోటి రూపాయలతో బృహత్తర పథకాన్ని రూపొందించారు.

జిల్లాపరిషత్ స్థాయీసంఘాల చైర్మన్‌గా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ ఈ పథకాన్ని తయారు చేశారు.

షెడ్యూలు కులాల, జాతుల, మహిళల, బాలల సంక్షేమం కొరకు కేటాయింపబడి పేరుకొనిపోయిన నిధులను ఈ పథకంక్రింద ఖర్చుచేయడానికి యింతవరకున్న అడ్డంకులను తొలగించడానికి, పెద్ద ప్రయత్నం జరుగుతున్నది. 1960-61 నుండి ఈయేడాది మార్చి మాసాంతం వరకు సాంఘిక సంక్షేమం కొరకు ఉద్దేశింపబడిన రు. 32.85 లక్షలలోనూ రు. 21.85 లక్షలను ఖర్చు చేయకుండా ఉంచడం జరిగింది. అలానే షెడ్యూలు జాతుల సంక్షేమానికి కేటాయించిన రు. 8.64 లక్షలలోనూ రు. 6.6 లక్షలను ఖర్చుచేయలేదు. మహిళల, బాలల సంక్షేమంకొరకు కేటాయించిన రు. 10.94 లక్షలలోనూ రు. 10.5 లక్షలను ఖర్చు చేయలేదు.

ఈ రకంగా కేటాయించబడి ఖర్చు చేయబడకుండా మిగిలిపోయిన నిధులు అవసరాలకు సరిపోవు. అందుచేత మిగిలిపోయిన నిధులను జాతీయ బ్యాంకులో డిపాజిటుచేసి, బలహీనవర్గాల సంక్షేమానికి ఉత్పాదక పథకాలక్రింద ఆ డిపాజిటుపై అయిదు రెట్లు రుణాన్ని తీసుకొనడానికి కలెక్టర్ ప్రతిపాదనలు చేశారు. అప్పుగా తీసికొన్న మొత్తాలను సులభతర వాయిదాలలో వసూలు చేయడం జరుగుతుంది. అప్పు తీసుకొన్నవారు తాను తీసుకొన్న అప్పును తిరిగి చెల్లించడానికి ప్రోత్సాహకరంగా ఉండేందుకు కూడాను డిపాజిట్లను వడ్డీతో పరిగణించి చివరి వాయిదాకు సరిపెట్టడం జరుగుతుంది.

పెద్ద ఎత్తున బలహీనవర్గాలకు సహాయం చేయాలనే జాతీయ బ్యాంకుల లక్ష్యమైనా తిరిగి వసూలుచేసే విషయంలో సరైన హామీలులేక ఇంతవరకు కొద్ది సహాయాన్ని మాత్రమే అందించాయి.

అయితే అప్పులను తిరిగి వసూలుచేసే విషయంలో భయసందేహాలు వలదని బ్యాంకులకు కలెక్టరు యిప్పుడు హామీ యిచ్చారు. ప్రస్తుతం కలెక్టరు రూపొందించిన కార్యక్రమంతో పెద్ద యెత్తున సహాయం చేయడానికి సిండికేటు బ్యాంకు ముందుకు వచ్చింది.

షెడ్యూలు కులాలకు రు. 10 లక్షలను, షెడ్యూలు జాతులకు రు. 3 లక్షలను కొద్ది రోజులక్రితం జిల్లాపరిషత్ స్థాయీసంఘం విడుదల చేసింది. కొద్ది రోజులలో మహిళల, బాలల సంక్షేమానికి రు. 5 లక్షలను విడుదల చేయనున్నట్లు తెలియ వచ్చింది.

ఇండ్ల స్థలాల పథకం

కుల, మతాలతో నిమిత్తం లేకుండా గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలని, ప్రతి కుటుంబానికి 150 చదరపు గజాల స్థలం యివ్వాలని, స్థలంఅభివృద్ధిక్రింద రు. 150లు ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది.

కృష్ణా జిల్లాలో 1,16,913 మంది భూమిలేని కుటుంబాలకు ఇండ్ల స్థలాల క్రింద 3651.70 ఎకరాలను పంపిణీ చేయడానికి గాను కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్ ఒక పథకాన్ని రూపొందించి ప్రభుత్వానికి పంపించారు.

ఈ పథకానికి రు. 4.01 కోట్లు ఖర్చవుతుంది. ఇది నూటికి నూరుపాళ్ళు కేంద్ర సహాయంతో కూడిన కార్యక్రమం.

మంచినీటి కొరత

కృష్ణాజిల్లాలో మంచినీటి కొరత తీర్చడానికిగాను రు. 4.77 లక్షలను విడుదల చేశారు.

వర్షాభావ ప్రాంతాలలో క్రొత్త బావులను త్రవ్వుతారు. తిరువూరు, నందిగామ, చిల్లకల్లు, కంచికచర్ల, మైలవరం, విస్సన్నపేట, నూజివీడు, గన్నవరం పంచాయితీ సమితులు వర్షాభావ ప్రాంతాలు. కంకిపాడు సమితిలో కూడ కొంతభాగం వర్షాభావానికి గురైంది.

కృష్ణాజిల్లాలో యింకా పూర్తి కావలసిన పనులకు రు 3 లక్షల మొత్తాన్ని కొద్ది రోజుల క్రితం విడుదల చేశారు.

పాక్ వైఖరిపట్ల స్వరణ్‌సింగ్ విచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

భారత్-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన పట్ల పాక్ అధికారులు చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు విచారం వ్యక్తం చేశారు.

ఈ రోజు పార్లమెంటులో తన మంత్రిత్వ శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ స్వరణ్‌సింగ్ పై విధంగా విచారం వెలిబుచ్చారు.

పాక్-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనలో రాజకీయ అంశాల నుండి మానవతా అంశాలను వేరు చేయడం జరిగిందని అయితే పాక్ అధికారులు మళ్ళీ రెంటినీ కలగాపులగం చేయాలని చూస్తున్నట్లు తోస్తున్నదని యిది చాలా విచారకరమైన, అసంతృప్తికరమైన విషయమని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు

పాక్ అధికారులు వెల్లడించిన ప్రతికూల ధోరణులవల్ల భేదాభిప్రాయాలు మరింత తీవ్రమవుతాయని ఆయన స్పష్టీకరించారు.

పాక్ అధికారుల వ్యాఖ్య విషయము [illegible] అధికారులు బంగ్లాదేశ్ అధికారులతో చర్చిస్తున్నారని తెలిపారు

బంగ్లాదేశ్ ఔదార్యం

బంగ్లాదేశ్ ప్రభుత్వమూ, ప్రధాని ముజిబుర్ రహ్మాన్ ప్రదర్శిస్తున్న ఔదార్యం ఫలితంగానే 6 లక్షల మంది బెంగాలీయేతరులు బంగ్లాదేశ్‌లో వుండగలుగుతున్నారన్న విషయాన్ని పాకిస్తాన్ పాలకులు విస్మరిస్తున్నారని శ్రీ స్వరణ్‌సింగ్ విమర్శించారు

భారత్ - బంగ్లాదేశ్ ప్రభుత్వాలు మానవతా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, అవి తమ మౌలిక రాజకీయ వైఖరులను విడనాడ కోవడంలేదని ఆయన స్పష్టీకరించారు.

పాకిస్తాన్ ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించక పోవడమన్నది ఈ ఖండంలో ప్రతికూల అంశంగానే వుండిపోయిన పెద్ద లోపం [illegible]. అది ఈ ఖండంలో మామూలు పరిస్థితి ఏర్పడడానికి ప్రతిబంధకంగానే పరిణమిస్తుంది తప్ప వేరుకాదని ఆయన స్పష్టంగా చెప్పారు.

బంగ్లాదేశ్‌లోని బెంగాలీయేతరులను చూసుకున్నట్లు, పాకిస్తాన్‌లోని బెంగాలీలను చూసుకోవడం లేదన్న విషయాన్ని గమనించాలన్నారు

బంగ్లాదేశ్ అధికారులతో చర్చలు జరిపిన అనంతరం పాకిస్తాన్‌కు సమాధానం పంపడం జరుగుతుందని తెలిపారు.

వి. కె. కృష్ణమీనన్

అంతకుముందు ఇండిపెండెంటు సభ్యులు శ్రీ వి. కె. కృష్ణమీనన్ చర్చలో పాల్గొంటూ [illegible] ఖైదీల, హద్దుల మార్పిడి సమస్యలు పాక్ - బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు యింతకు మునుపెన్నడో పరిష్కరించి వుండవలసిందని పేర్కొన్నారు.

విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ సురేందర్ పాల్‌సింగ్ నిన్న ఒక ప్రకటనలో ప్రపంచ నిరాయుధీకరణ పథక విషయాన్ని ప్రస్తావించకపోవడం [illegible] ప్రపంచ వ్యాప్తంగా [illegible] నిరాయుధీకరణ జరక్కపోతే భారత్‌లాంటి దేశాలు [illegible] ఆయన హెచ్చరించారు. భారత దేశం రక్షణకు ఏటా రు. 1600 కోట్లు ఖర్చు పెడుతున్నదని వాస్తవానికి దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది ఎంతో భారమైన మొత్తమని ఆయన అన్నారు

కేంద్రమంత్రుల హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ గోఖలే ఉక్కు-, గనులమంత్రి శ్రీ మోహన్‌కుమారమంగళం నేడు సుప్రీం కోర్టు తీర్పుపట్ల హర్షం ప్రకటించారు.

పి. టి. ఐ. విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వారు పై విషయంపై తమ హర్షం వ్యక్తం చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు పాఠాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయవలెను. తీర్పుపై వ్యాఖ్యానించడం కష్టం. అయితే తీర్పును స్థూలంగా చదివితే, రాజ్యాంగ సవరణలవల్ల సాధించదల్చిన లక్ష్యాలను సుప్రీంకోర్టు ఆమోదించినట్టే తెలుస్తున్నదని న్యాయశాఖ మంత్రి అన్నారు.

రాజ్యాంగ సవరణల్లో ఎక్కువ భాగాన్ని సుప్రీంకోర్టు ధృవీకరించడం, గోలక్‌నాథ్ కేసు నాటి మెజారిటీ తీర్పును తిరస్కరించడం - పరస్పర ప్రోత్సాహకరమైన విషయమని ఉక్కు, గనుల మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం అన్నారు.

రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదనే ఒక కొత్త సూత్రాన్ని విధించినట్లు తోస్తున్నది. అయితే తీర్పు పాఠాలను చదివితే, ప్రాథమిక హక్కులు కానీ, ఆస్తి హక్కు కానీ రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగాలన్న అభిప్రాయం న్యాయమూర్తులకు లేనట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు. ఆ మేరకు, సామాజిక ఆర్థిక కార్యక్రమాల అమలుకు ప్రతిబంధకంగా వున్న అవరోధాలన్నీ తొలగిపోయినట్లే అని ఆయన పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ప్రాథమిక హక్కుల కేసు పైన రాజ్యాంగ సవరణలపై సుప్రీంకోర్టులోని 13మంది న్యాయమూర్తులు వేర్వేరు తీర్పులలో పేర్కొన్న అంశాల వివరాలను కొంతవరకు ఇచ్చాం. మిగిలినవి నేడిస్తున్నాం. (సం.)

ఖన్నా అభిప్రాయం

సవరింప వీలుకాని రాజ్యాంగం ప్రజా పాలనతో సమానం. రాజ్యాంగంలో ఏదీ మార్పు వీలుకానిది వుండదు" అని న్యాయమూర్తి హెచ్. ఆర్. ఖన్నా పేర్కొన్నారు.

24, 25, 29 రాజ్యాంగ సవరణలు మూడూ కూడా చెల్లుబడి అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

అయితే 31 (సి) ఆర్టికల్ లోని రెండవ భాగం చెల్లనేరదని పేర్కొన్నారు.

మాత్యూ

24,29 రాజ్యాంగ సవరణలు ఆర్టికల్ 31 (సి) తో సహా 25 వ రాజ్యాంగ సవరణ అన్నీ చెల్లుబడి అవుతాయని న్యాయమూర్తి మాత్యూ పేర్కొన్నారు.

ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు లేదంటూ గోలక్‌నాథ్ కేసులో ఇచ్చిన తీర్పు సక్రమమైనది కాదని స్పష్టీకరించారు.

బేగ్

మూడు రాజ్యాంగ సవరణలు పూర్తిగా చెల్లుబడి అవుతాయని న్యాయమూర్తి ఎం. హెచ్. బేగ్ అభిప్రాయపడ్డారు.

ద్వివేది

మూడు రాజ్యాంగ సవరణలు, పూర్తిగా చెల్లుబడి అవుతాయని న్యాయమూర్తి ఎస్. ఎన్. ద్వివేది పేర్కొన్నారు.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన మెజారిటీ తీర్పు సరైనదికాదని దానిని రద్దు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

చంద్రచూడ్

మొత్తం మూడు రాజ్యాంగ సవరణలు చెల్లుబడి అవుతాయని న్యాయమూర్తి వై. వి. చంద్రచూడ్ పేర్కొన్నారు.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మెజారిటీ తీర్పు సరైనదికాదని ఆయన తన తీర్పులో అభిప్రాయపడ్డారు.

స్వేచ్ఛాఫలాలను అందరూ సమానంగా పంచుకునేందుకు వీలు కల్పించడానికి పార్లమెంటుకు అధికారం ఇద్దాం. ప్రాథమిక హక్కులను అందరూ సమానంగా అనుభవించే పరిస్థితులను ప్రభుత్వం సృష్టించలేక పోయినట్లయితే కొద్దిమంది స్వాతంత్ర్యాలు హరించిపోతాయి. అంతేకాక ఎక్కువ మందికి వున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎక్కువ మంది దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వుంటుంది" అని న్యాయమూర్తి చంద్రచూడ్ తన తీర్పులో పేర్కొన్నారు.

విశిష్టమైన తీర్పు

న్యూఢిల్లీ ఏప్రిల్ 24

నేటి సుప్రీం కోర్టు తీర్పు చాలా విధాలుగా విశిష్టమైనది.

గతంలో ఎన్నడూ స్పెషల్ బెంచిలో ఇంత మంది న్యాయమూర్తులు లేరు. లోగడ ఏ సమస్యపైనా గతంలో ఇంత మంది అంటే 11 మంది తమ తీర్పు పాఠాలను చదవలేదు.

అందరి న్యాయమూర్తుల తీర్పు కలిపి మొత్తం 1117 పేజీలు వుంది. న్యాయమూర్తి రే 237 పేజీలతీర్పు చదవగా, న్యాయమూర్తి బేగ్ 47 పేజీల తీర్పు చదివారు.

జడ్జి అందరూ తమ తీర్పు పాఠాలను ఒక్క రోజులోనే చదవడానికి అవకాశం కల్పించాలన్న వుద్దేశంతో ప్రతి ఒకరు 20 నిముషాల్లోనే తమ పాఠాలను చదవాలని చీఫ్ జస్టిస్ వ్యవధి విధించారు.

అందువల్ల ఎక్కువ మంది జడ్జిలు తీర్పులోని ముఖ్యమైన భాగాలను, అంతిమ నిర్ణయాలను మాత్రమే చదవగలిగారు.

20 నిమిషాలకు మించి సమయం తీసుకున్న జడ్జీలను చీఫ్‌జస్టిస్ కొందరిని ముగించవలసిందిగా హెచ్చరిస్తూ చిన్న చీటి పంపారు.

అనారోగ్యంగా ఉన్న న్యాయమూర్తి శ్రీ బేగ్, [illegible] ఉన్నప్పటికి, 20 నిముషాల పాటు తమ తీర్పు పాఠాన్ని చదివారు.

"గోధుమ సేకరణ ధరను మార్చేది లేదు"

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ప్రస్తుత గోధుమ సేకరణ ధరను పునర్ వ్యవస్థీకరించే ప్రశ్నే లేదని వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్‌సభలో తెలియజేశారు.

మహారాష్ట్రలో ఆహార ధాన్యాల సేకరణ ప్రారంభం చేసుకోవడం, పోలీసు కాల్పులు జరిగినందుపై లోక్‌సభ సభ్యులు శ్రీ మధుదండవతే, మరొకరు ప్రవేశపెట్టిన శ్రద్ధాకర్షణ తీర్మానానికి సమాధానం చెపుతూ మంత్రి పై విధంగా తెలియజేశారు.

వ్యవసాయ వుత్పత్తుల కమిటీ సిఫారసుల ప్రాతిపదికపై గోధుమల సేకరణ ధరలను నిర్ణయించడం జరిగిందని ముఖ్యమంత్రుల సమావేశం ఈ ధరలను ఆమోదించిందని తెలిపారు.

ధరను ఎప్పుడైనా మార్పు చేయవలసివస్తే నిపుణుల సలహా ప్రాతిపదికపై మాత్రమే చేయవలసి వుంటుందని అన్నారు.

గోధుమ సేకరణను త్వరితం చేయుటానికి ధరలను పెంచాలని జనసంఘ సభ్యులు శ్రీ వాజ్‌పేయి చేసిన సూచనపై మంత్రి పై విధంగా తెలిపారు.

యస్. యం. బెనర్జీ విమర్శ

మహారాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చడంలో కేంద్రం విఫలమైందని కమ్యూనిస్టు సభ సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ విమర్శించారు.

కొంత కాలానికి మహారాష్ట్రకు ఆహారధాన్యాల సరఫరాను ప్రభుత్వం ఆపివేసి, ప్రజలను పోలీసు తూటాలకు గురిచేస్తున్నదని విమర్శించారు.

ఆకలితో చనిపోవటంకంటే కాల్పులలో చనిపోవడం మంచిదన్న నిర్ణయానికి మహారాష్ట్ర ప్రజలు వచ్చారని తెలియజేశారు.

మార్కెట్ ధరలు

విజయవాడ, ఏప్రిల్ 25

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరక్టరు నేడు అందజేసిన 24-4-73 నాటి టోకు ధరలు (క్వింటాల్‌కు రూపాయలు పైసలు).

ధాన్యం

	వెండిట్లు	అక్కుళ్ళు
విజయవాడ	—	—

బియ్యం

విజయవాడ	143.00	128.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	167.00	187.00
రాజమండ్రి	170.00	185.00
గుంటూరు	175.00	195.00
	పెసలు	శనగలు
విజయవాడ	208.00	160.00
రాజమండ్రి	220.00	—
గుంటూరు	225.00	150.00

వేరుశనగ

	[illegible]	[illegible]
విజయవాడ	—	365.00
[illegible]	[illegible]	[illegible]

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	171.50	164.00
తాడేపల్లిగూడెం	165.00	150.00

ధనియాలు

విజయవాడ	[illegible]

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల కడప	[illegible]	[illegible]

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	340.00	310.00

ప్రత్తి

	[illegible]	[illegible]
ఆదోని	218.00	265.00
పామూరు	—	

చింతపండు

	1వ రకం,	2వ రకం
విజయవాడ	360.00	300.00

కొబ్బరికాయలు

1000కి	[illegible]	[illegible]
విజయవాడ	600.00	—
పాలకొల్లు	—	—

రామచంద్రన్‌తో మార్క్సిస్టు నాయకుని చర్చలు

మద్రాసు, ఏప్రిల్ 25

అన్నా డి. యం. కె. నాయకులు శ్రీ యం. జి. రామచంద్రన్, మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ పి. రామమూర్తిలు నేడిక్కడ కలుసుకొని దిండిగల్ లోక్‌సభ ఉపఎన్నికను గురించి చర్చలు జరిపారు.

తమపార్టీ అభ్యర్థిని బలపరచవలసిందిగా శ్రీ రామచంద్రన్ మార్క్సిస్టుపార్టీకి చేసిన విజ్ఞప్తి అనంతరం ఈసమావేశం జరిగింది.

డి. యం. కె. సిండికేట్‌లతోపాటు కాంగ్రెస్‌కు కూడా వ్యతిరేకంగా స్వతంత్రమైన ప్రతిపక్షంగా అన్నా డి. యం. కె వ్యవహరించితే, దిండిగల్ ఉపఎన్నికలో పోటీ చేయాలని తమ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని పునః పరిశీలించగలమని శ్రీ రామమూర్తి ప్రకటించారు.

మార్క్సిస్టుపార్టీకి సంతృప్తి కలిగించే విధంగా శ్రీరామచంద్రన్ ఒక ప్రకటన చేయగలనని తనకు చెప్పారని శ్రీరామమూర్తి అన్నారు.

ఈ ప్రకటనను పరిశీలించిన అనంతరం తమ పార్టీ ఒక నిర్ణయం తీసుకోగలదని శ్రీరామమూర్తి చెప్పారు.

దిండిగల్ లో మార్క్సిస్టుపార్టీ పోటీ

రామమూర్తి ప్రకటన

మదురై, ఏప్రిల్ 24

డి. యం. కె సిండికేట్‌లను వ్యతిరేకించటంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వతంత్రమైన ప్రతిపక్షంగా అన్నా డి. యం. కె వ్యవహరించితేనే దిండిగల్ లోక్‌సభ ఉపఎన్నికలో పోటీచేయాలన్న నిర్ణయాన్ని పునఃపరిశీలించే సమస్యే లేదని మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ పి. రామమూర్తి నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెసు విధానాలపట్ల అన్నా డి. యం. కె అవలంబించే వైఖరి చాలా ముఖ్యమైనది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలను అణచివేసే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా పోరాడుతూ, పార్లమెంటులో వామపక్ష ప్రజాతంత్ర శక్తులకు బలం చేకూర్చే విధంగా ఎ డి. యం. కె వ్యవహరించగలదా అనే అంశానికి డి. ఎం. కె అవినీతికర, అణచివేత విధానాలకు వ్యతిరేకంగా జరిపే పోరాటమంత ప్రాధాన్యత వుంది అని ఆయనన్నారు.

డి. యం. కె; కాంగ్రెస్‌ల ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగానూ, అభివృద్ధి నిరోధక సిండికేట్‌కు వ్యతిరేకంగానూ తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని శ్రీ రామమూర్తి చెప్పారు.

పై వాస్తవాలను ఎ. డి. యం. కె. గుర్తించక పోవటంవల్ల శ్రీ రామమూర్తి విచారం ప్రకటించారు. విధానాల ప్రాతిపదికపై తాము ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు నిస్తామని శ్రీ యం. జి. రామచంద్రన్ ఇటీవల చేసిన ప్రకటనను ఆయన ప్రస్తావించారు.

సిండికేట్‌తో రహస్య ఒప్పందంలేదని కరుణానిధి

మద్రాసు, ఏప్రిల్ 24

అన్నా డి. యం. కె. కు వ్యతిరేకంగా డి. యం. కె., సిండికేట్‌ల మధ్య ఒక రహస్య ఒప్పందం వున్నదనటాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నేడిక్కడ ఖండించారు.

ఇటువంటి ఒప్పందంవున్నదని ఎ. డి. యం. కె ఇటీవల చేసిన విమర్శను గురించి పత్రికల వారు ప్రశ్నించగా శ్రీ కరుణానిధి పై విధంగా అన్నారు.

కీర్తిశేషులు శ్రీ అన్నాదురై భార్య శ్రీమతి రాణి అన్నాదురై డి. యం. కె సభ్యురాలా అన్న ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు ఆయన నిరాకరించారు. ఆమె డి ఎం కె సభ్యురాలు అయినట్లయితే, పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తూ ఆమె చేసిన ప్రకటనపై ఏమైనా చర్య తీసుకోవాలని ఆలోచిస్తున్నారా అన్న ప్రశ్నకు కూడా ఆయన సమాధానం ఇవ్వలేదు.

దిండిగల్ ఉప ఎన్నికలో ప్రచారాన్ని శాంతియుతంగా నిర్వహించవలసిందిగా అన్ని రాజకీయపార్టీలను ఆయన కోరారు.

ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరౌతాను

కావేరి జలాల సమస్యపై ఏప్రిల్ 29 న న్యూఢిల్లీలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. యల్ రావు ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరవుతానని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ చెప్పారు.

కేరళ, మైసూరు ముఖ్యమంత్రులు కూడా ఈసమావేశానికి హాజరవుతారని తమకు శ్రీ కె. యల్. రావు చెప్పారని ఆయన తెలిపారు.

సోవియట్ విమాన పరిశ్రమ డిప్యూటీ మంత్రి ఇ. వి. రోమిసిల్ నాయకత్వాన హైదరాబాదుకు ఏప్రిల్ 22న వచ్చిన ఉన్నతాధికార ప్రతినిధివర్గం [illegible]లో గవర్నరు సలహాదారుడు శ్రీ హెచ్. శరీన్‌ను చూడవచ్చును.

నర్సరావుపేటలో పంచదార పంపిణీలో కుంభకోణం

కార్డులున్నవారికి పంచగా మిగిలిందేమవుతున్నటు?

నర్సరావుపేట, ఏప్రిల్ 24

నర్సరావుపేటలో పంచదార పంపిణీ ఎవరూ అన్నట్లు ప్రజలలో తప్పిదంగా ఉన్నది. నర్సరావుపేట జనాభా 43000. ఈ పట్టణానికి ప్రతినెల 42000 వేల కిలోల పంచదార విడుదలచేస్తున్నారు. ఈ పంచదార పంపకానికి 70 డిపోలు షుగర్ వారులలో ఏర్పాటుచేశారు. జనాభాలో 20 వేల మందికి పంచదార కార్డులు లేవు. ఈ 20 వేల మంది పేద ప్రజలకు బియ్యం కార్డులున్న స్టాకు వుంచే ప్రతి కార్డుకు 1 కిలో పంచదార యిచ్చే పద్ధతిపై నిర్ణయాలు చేశారు. కానీ ఆచరణలో బియ్యంకార్డులున్న పేదలకు పంచదారలేదు.

మిగిలిన 23000 మంది ప్రజలకు పంచదారకార్డులిచ్చారు. పీసీలో ఉద్యోగులు, ధనికులు కుటుంబాలకు నెలకు 5 కిలోలు, మిగతా ప్రజలందరికి 2 కిలోల చొప్పున పంచదారకు కార్డులిచ్చారు. కార్డు హోల్డర్లకు ఇచ్చే పంచదార నెలకు 18000 కిలోలకు మించదు. బియ్యం కార్డు హోల్డర్లకు 3 వేల కిలోలకుమించి ఇవ్వరు.

పంచదారకార్డులకు, బియ్యం కార్డులున్న వారికి ప్రతినెల 21,000 వేల కిలోలుమాత్రం అందుతుంది. మిగిలిన 21,000 కిలోల పంచదార ప్రతినెల ఏమవుతుందనే ప్రశ్నకు జవాబు దొరకటంలేదు. ఈ విషయం పంచదార పంపకం చేయుస్తున్న తాలూకా తహశీల్దారు శ్రీ వీరన్న దృష్టికి తీసుకెళ్ళినా జవాబు లేదు. అదనంగా డీలర్లు తీసుకున్న పంచదార ప్రతి నెల బ్లాకు మార్కెట్లలో అమ్మకం జరుగుతుంది. ఈ విధంగా బ్లాకు మార్కెట్టులో అమ్ముకొనేందుకు కోటా దారు యిస్తున్న అధికారులకు డీలర్లు ప్రతి నెలా డబ్బు ముట్టచెప్పుతున్నారు. ఈ "పంచదార పంపకం"లో ప్రతి నెల అధికారులకు రు 7,000 ల వరకు ముడుతున్నాయన్నారు. ఈ విషయం విచారణకు పెడితే అనేక ఆసక్తిదాయకమైన విషయాలు బయటపడ గలవు.

పాత గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంచదార అందుట దుర్లభం. గ్రామీణ ప్రాంతం డీలర్లలో ఎక్కువ మంది అధికారుల మామూళ్ళ క్రింద, తమ ఖర్చుల క్రింద పంచదారను బస్తీలోనే అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.

పంచదార డీలర్ల నియామకంలో అంతులేని అవినీతి, దొంగ వ్యాపారస్తులనే డీలర్లుగా నియామకం చేసే అధికారుల అవినీతి పద్ధతులను ప్రభుత్వం విచారణకు పెడితే అన్ని బైటపడతాయి.

భారత-బంగ్లాల మధ్య వాతావరణ సమాచార మార్పిడి

టెలిప్రింటరు సంబంధాలు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

భారత - బంగ్లాదేశ్‌ల మధ్య వాతావరణ సమాచారం, రోజువారీ మార్పిడి చేసుకోవడానికి కలకత్తా - ఢాకా వాతావరణ పరిశోధనా కేంద్రాలమధ్య టెలిప్రింటర్ సంబంధాలు ఏర్పరచ బడ్డాయి.

వరదలు, తుఫాన్ హెచ్చరికలు సహిత వాతావరణ సమాచార మార్పిడి ఈ టెలిప్రింటర్ ద్వారా అనునిత్యమూ జరుగుతుంటాయి.

ధాన్యం వుత్పత్తి తగ్గుదల

బెంగుళూరు, ఏప్రిల్ 24

మైసూరు రాష్ట్రంలో 1972-73 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 14 లక్షల టన్నులు తగ్గిపోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్‌అర్స్ నేడు రాష్ట్ర శాసనమండలిలో తెలియజేశారు.

ఆహార ధాన్యాల ధరలు పెరుగుదలకు వుత్పత్తి తగ్గిపోవటం ఒక కారణమని ఆయన అన్నారు.

దేశ మంతటా గోధుమలకు కొరత ఏర్పడిన దృష్ట్యా రాష్ట్రం గోధుమల కోటాను 40 వేల టన్నుల నుండి 15 వేల టన్నులకు కేంద్రం తగ్గించిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనేందుకు గోధుమ కోటాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు.

మంగుళూరు హార్బరుకు రు. 4. 25 కోట్లు

బెంగుళూరు, ఏప్రిల్ 24

మంగుళూరు హార్బర్ పోర్టుకు 1973-74 లో రు. 4. 25 కోట్లు కేటాయించినట్లు కేంద్ర నౌకా రవాణాశాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

పిడుగుపడి ఏడుగురి మృతి

మల్లాపురం, ఏప్రిల్ 24

మల్లాపురం జిల్లాలోని కొన్ని గ్రామాలలో నిన్న పిడుగుపాటువల్ల ఏడుగురు మరణించారని, కొద్దిమంది గాయపడ్డారని ఇక్కడికి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

మల్లాపురం జిల్లాలోని అనేక ప్రాంతాలలో నిన్న వర్షము, పిడుగులతోకూడిన జల్లులు పడ్డాయి.

కోజికోడ్ జిల్లాలో గత రాత్రి పిడుగు పాటువల్ల పలుగురు పిల్లలు, ముగ్గురు స్త్రీలు గాయపడినారు. గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు.

ప్రధాన మంత్రికి శ్రీ అంజయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి శ్రీ టి అంజయ్య ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని ప్రాంతీయ ఉద్యమాల ఫలితంగా తలెత్తిన సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని సాధించడం అవసరమని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతిపాలన కాలంలోనే పరిష్కారం సాధించడం అవసరమని ఆయన తెలిపారు. రాయలసీమ, తెలంగాణా, కోస్తా ఆంధ్ర ప్రాంతాలలోని వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర శాసనసభ స్పీకరు, ఇతర నాయకులు ప్రధాని ఆహ్వానాన్ని పురస్కరించుకొని నేడిక్కడికి వచ్చారు.

ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కొత్త వేతన స్కేలు

కేరళ ప్రభుత్వ నిర్ణయం

తిరువనంతపురం, ఏప్రిల్ 24

అప్పర్ ప్రైమరీ., లోయరు ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కేరళ ప్రభుత్వం నూతన వేతనస్కేళ్ళను నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం ప్రధానోపాధ్యాయుల స్కేలు రు. 175 నుండి 315 వుంటుంది.

వచ్చే జూన్ 1 వ తేదీనుండి నూతన స్కేళ్ళు అమలులోకి వస్తాయని అధికార ప్రకటన తెలియజేసింది. అయితే ప్రభుత్వం నిర్ణయించిన అర్హతలుగల వారికి మాత్రమే యీ నూతన స్కేలు వర్తిస్తుంది.

టెలివిజన్ సెట్ల తయారీ పరిజ్ఞానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

హైదరాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కంపెనీ, టెలివిజన్ సెట్ల తయారీకి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం సంపాదించిందని నేడు లోక్‌సభలో ఎలక్ట్రానిక్స్ మంత్రి శ్రీ కె సి పంత్ తెలియజేశారు.

ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని గుర్తింపు పొందిన వారికి అందజేయటం జరిగిందని మంత్రి అన్నారు.

బాన్‌లో బ్రెజ్నెవ్ పర్యటన

బాన్, ఏప్రిల్ 25

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్ మే 18-22 తేదీల మధ్య బాన్‌లో పర్యటిస్తారని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్ మే ఒకటి, రెండు తేదీలలో అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌తో వాషింగ్టన్‌లో సంభాషణలు జరుపుతారు.

పాసింజరు ప్రమాదంపై విచారణ

హైదరాబాదు, ఏప్రిల్ 25

కుర్దువాడి-మీరజ్ పాసింజరు ఈనెల 23న పట్టాలు తప్పిన ఘటనపై ఈనెల 28న ఉదయం 10 గంటలకు పంఢర్‌పూర్ స్టేషన్‌లో విచారణ జరుగుతుంది.

పంఢర్‌పూర్, సంగోలి స్టేషన్ల మధ్య ప్రమాదం సంభవించింది.

రైల్వే రక్షణ విభాగం అడిషనల్ కమిషనరు విచారణ జరుపుతారు.

ప్రమాదం విషయమై వివరాలు తెలిసిన వారు ఎంక్వైరీ స్టేషన్‌కు వచ్చి ఆ రోజున తెలపవచ్చుగాని లేదా అడిషనల్ కమిషనర్ ఆఫ్ రైల్వేసేఫ్టీ, 7, శేషాద్రిరోడ్, గాంధీనగర్ పోస్టు బెంగుళూరు అనే అడ్రసుకు తెలపవచ్చుగాని తెలియజేయవలసిందిగా రైల్వే అధికారులు కోరుతున్నారు.

రాష్ట్రంలో ప్రధాని పర్యటనకై విజ్ఞప్తి

శ్రీ నరసప్ప ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 25

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని శ్రీమతిగాంధి పర్యటించి రాష్ట్ర భవిష్యత్తుపై ప్రజల అపోహలను తొలగించాలని పత్తికొండకు చెందిన కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ కె నరసప్ప ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర పరిష్కారానికై సమావేశంజరిపే సమయంలో ఉభయ ప్రాంతాల పెద్దలతోబాటు ప్రాథమిక ప్రయోజనాల సమైక్యతకు అత్యంత ప్రాధాన్యత నివ్వటం అవసరమని దీన్ని నాయకులు దృష్టిలో వుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మెజారిటీగా వున్న కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశాన్ని కేంద్ర నాయకత్వం ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

శ్రీ నరసప్ప ఇదివరకు శ్రీ దామోదరం సంజీవయ్యకు అత్యంత సన్నిహితులు. జాతీయ ప్రగతికి తెలుగు మాట్లాడే ప్రజల సమైక్యత చాలా అవసరమని 1956 నుండి వస్తున్నట్టుగా విశ్వసించిన వారని ఈ విషయాన్ని వెనకబడిన కులాలు, తరగతులవారు హరిజనులు ఇతర దళిత వర్గాలు గమనించాలని శ్రీ నరసప్ప విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం కళాశాలలో కెమిస్ట్రీ పరీక్ష

ఈ నెల 28 న

హైదరాబాదు, ఏప్రిల్ 25

ఖమ్మం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బి. ఎస్. సి. పార్ట్ యూనివర్సిటీ పేపర్ III కెమిస్ట్రీలో రీ ఎగ్జామినేషన్ శనివారం అనగా ఏప్రిల్ 28 న ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేస్తున్నారు.

ఏప్రిల్ 6 న ఈ పరీక్షను ఆ పేపర్‌లో అక్రమ పద్ధతులు జరిగినందువల్ల ఆయన రద్దుచేశారు.

రాజస్థాన్‌లో విద్యుచ్ఛక్తి సరఫరాకు ఆటంకం

జైపూర్, ఏప్రిల్ 25

ప్రతాప్‌సాగర్, జవహర్‌సాగర్ విద్యుత్కేంద్రాలను నెలకొల్పటంలో కెనడియన్ ఇంజనీర్లకు సహాయం అందిరావలసిందిగా రాజస్థాన్ ప్రభుత్వం నేడు విజ్ఞప్తి చేసింది. ఈ విద్యుత్కేంద్రాలు ఏప్రిల్ 22 వ తేదీ అర్ధరాత్రి ఆకస్మికంగా ఆగిపోయాయి.

ఈరోజు ఉదయం కెనడియన్ ఇంజనీర్ల బృందం విద్యుత్కేంద్రాలను పర్యవేక్షించిందని ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

ఇదిలా వుండగా రాజస్థాన్ అణు విద్యుత్కేంద్రం నిన్నటినుండి పనిచేయటం ప్రారంభించింది. నేడు ఇది మెగా వాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తోందని విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎ. కె. రామ్ తెలిపారు.

అంతర్జాతీయ గడియారం

తూర్పు జర్మనీ శాస్త్రవేత్త రూపకల్పన

బెర్లిన్, ఏప్రిల్ 25

ప్రపంచంలో అన్ని ప్రాంతాలకూ టైం తెలిపే ఒక యూనివర్సల్ ట్రాఫిక్ వాచీని తూర్పు జర్మనీ శాస్త్రవేత్త కనిపెట్టారు. ఇది ప్రపంచంలోని ఏదేశంలోనైనా ఏ నగరంలోనైనా ఎంత టైం అయిందో ఇట్టే చెప్పేస్తుంది.

గ్రీన్‌విచ్ టైంను కొలబద్దగా తీసుకొని ఈ వాచీని తయారుచేశారు. ఏ ప్రాంతంలోనైనా టైం ఎంతైందో తెలియజేసేందుకు గ్రీన్‌విచ్ టైం కంటే ఎంత ఎక్కువో, ఎంత తక్కువో ఈవాచీ తెలుపుతుంది. తక్కువైతే మైనస్ గుర్తు ఆ పక్కన ఉంటుంది. దాన్ని గ్రీన్‌విచ్ టైంతో కలిపితే అప్పటికి టైం ఎంతైందో తెలుస్తుంది. ఎక్కువ ఉంటే ప్లస్ గుర్తువేసి పరిశీలించటం జరుగుతుంది. దాన్ని గ్రీన్‌విచ్ కాలంతో కలిపితే ఆ ప్రదేశంలో టైం ఎంతయిందీ తెలుస్తుంది.

ఉదాహరణకు గ్రీన్‌విచ్ టైం ఉదయం 1 గంట అయినప్పుడు ఒక ప్రదేశంలో (ప్లస్) 9 గంటలు అని గుర్తించుకొంటే ఆ ప్రదేశంలో టైం ఉదయం 10 గం॥ అయిందన్నమాట.

మరొక ప్రదేశంలో (మైనస్) 3 గం॥ అని ఉందనుకోండి అప్పుడా ప్రదేశంలో తెల్లవారుఝాము 4 గం॥లు అయిందన్నమాట.

హత్యా నేరానికి మరణ శిక్ష

మంగళగిరి, ఏప్రిల్ 25

తాడేపల్లి నాస్తికుడు గొట్టిముక్కల భరత్‌కుమార్ అనే వ్యక్తి మంగళగిరి ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్న కిళ్ళీకొట్టు యజమాని ఆహమ్మదీను హత్యచేసినందుకు గుంటూరు ఫస్ట్ అడిషనల్ జడ్జి విచారించి భరత్‌కుమార్‌కు మరణశిక్ష విధించుతూ నిన్న తీర్పు చెప్పారు. కేసును శ్రీ జి అజయ్‌కుమార్ మంగళగిరి యస్. ఐ. దర్యాప్తు జరిపారు.

విద్యార్థులపై క్రిమినల్ కేసుల ఉపసంహరణ?

విజయవాడ, ఏప్రిల్ 24

వేర్పాటు ఆందోళన సందర్భంగా విద్యార్థులపై నమోదు చేయబడిన 36 క్రిమినల్ కేసులను ఉపసంహరించాలని కృష్ణాజిల్లా మేజిస్ట్రేటు నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

తాత్కాలిక టీచర్ల సర్వీసు వేసవి సెలవుల్లో పొడిగింపు

హైదరాబాదు, ఏప్రిల్ 23

ట్రైనింగ్ అర్హత ఉన్న వారికి లేని వారికీ మేనేజిమెంటు స్కూళ్ళలోని తాత్కాలిక ఉపాధ్యాయులందరి సర్వీసును వేసవి సెలవులకు కూడా పొడిగిస్తూ విద్యా శాఖ టీచర్ల యూనియన్ కోరిన ఫలితంగా ఉత్తర్వు జారీ చేసిందని టీచర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుబ్బారావు తెలిపారు.

ఈ ఉత్తర్వు జారీ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేశారు. ఇకపై సమస్యలను కూడా ఇక ముందు ఏ ఆటంకాలు లేకుండా ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న ఆశాభావం ఆయన వ్యక్తపరిచారు.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
ఆంధ్రప్రదేశ్ సర్కిల్
హైదరాబాదు - 500029

ఒక డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడ్ II ఖాళీకి: షెడ్యూల్డు కులము అభ్యర్థులకు రిజర్వు చేయబడినది. జీతం: రు. 110-4-150-ఇ. బి.-4-180-5-180- ఇ. బి.-5-245, విద్యార్హతలు: మెట్రిక్యులేషన్. (i) తప్పక కావలసినది: గుర్తించబడిన ఆర్ట్స్ & క్రాఫ్ట్స్ కాలేజినుండి సర్టిఫికెట్. (ii) కావలసినది: ఫెరో ప్రింటింగ్ మెషీన్ నిర్వహణ, సర్వే పటలలో అనుభవం; వయస్సు: 18-28 సంవత్సరాల మధ్య (నిబంధనల ప్రకారం షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు సడలించబడును) డ్యూటీస్థలం, మామూలుగా హైదరాబాదులో. అయితే భారతదేశంలో యెక్కడైనా మార్చవచ్చు. అభ్యర్థులు ఇంటర్‌వ్యూకు పిలవబడినపుడు వారు స్టేట్/సెంట్రల్ గవర్నమెంటు ఎంప్లాయి కానిచో వారి దగ్గరలోని స్టేషన్ నుండి హైదరాబాదుకు రానుపోను III వ తరగతి రైల్వేచార్జి ఇవ్వబడుతుంది. అయితే ఆ దూరం 80 కి. మీ. మించి వుండాలి. రైల్వే రసీదు దాఖలు చేయాలి.

వయస్సు, విద్యార్హతలు, అనుభవం, మరియు సర్టిఫికెటు ఎటెస్ట్ చేయబడిన కాపీ, పూర్తి వివరాలతో డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ సర్కిల్, బషీర్‌బాగ్, హైదరాబాదు-500029, వారికి 26-5-1973 వ గారి, లోపునగాని చేరునట్లు పంపాలి.

davp 606 (3)/73

పాప్యులర్ పాప్యులారిటీ కంటెస్ట్
ఎంట్రీ ఫీజు లేదు - మీరు బహుమతి పొందగలరు

మొదటి బహుమతి: ఒక స్కూటరు వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్, రెండవ బహుమతి: ఒక సెపురికార్డర్, లేక ఆటోమెటిక్ కెమెరా లేక రేడియోగ్రాం, మూడవ బహుమతి: (100) లోటో జపాన్ మోడల్ 3 బాండ్ ఆల్‌ట్రాన్సిస్టర్లు (ట్రాన్సిస్టరు వెల రు 210/-. 4 వ బహుమతి (10) లోటో జూనియర్ జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వేవ్ ట్రాన్సిస్టర్ ఖరీదు రు 250/-

మీరు చేయవలసినది

17 (పదునేడు) మండి 32 (ముప్పదిరెండు) వరకుగల అంకెలను నిలువుగా, అడ్డంగా, అడ్డదిడ్డంగా ఎటుకూడినా మొత్తం 98 (తొంభై ఎనిమిది) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించవలెను.

ఎంట్రెన్స్ ఫీజు: ఎంట్రీఫీజులేదు. ఇది ఒక పాప్యులారిటీపోటీ మాత్రమే.

చివరి తేదీ: 18-5-73 ఫలితం తేది 20-5-73.

16నుండి 31వరకు ఉపయోగించి వచ్చే మొత్తం 94 మా ద్వారా గడనను పూరించినది.

20	23	26	25
27	24	2	22
29	30	19	16
18	17	28	31

పోటీనిబంధనలు: (1) పాదాకాగితం ఉపయోగించాలి. (2) సవరణలు, దిద్దులు, ఎంట్రీలు అంగీకరించబడవు (3) ప్రశ్నేందర తీర్మానం ఖాయమైనది. మరియు చట్టంగా న్యాయమైనది ఈ పోటీవిషయంలో ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం (4) పరిష్కారమునకు మా ఆఫీసు సీలుపాల్యూషనుతో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. అనేకులకు బహుమతి ఇవ్వబడును (5) మొదటి బహుమతి (6) ఆఫీసు సీలు పొల్యూషన్‌తో సక్రమంగా ఉన్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. (7) రెండవ బహుమతి: (1) పైన అడ్డంగావున్న మూడు వరుసలతో సమంగా వున్నదానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి. (100) మా ఆఫీసు సీలు పొల్యూషన్‌తో ఏ వరుసలోనైనా, సంఖ్యతోనైనా, ఎక్కడైనా, సమానంగావున్న దానికి ఇవ్వబడును. (8) నాల్గవ బహుమతి: ప్రతి ప్రవేశాలను పంపిన వారికి. (10) ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. (9) గెలుపొందినవారు పదవ బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, వైగెన్సు ఫీజు చెల్లించవలెయును. (10) 3వ మరియు 4వ బహుమతి గెలుపొందినవారు కూడా పైన తెల్పిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించాలి మరియు మా నిబంధనలకు, మరులకు లోబడి వుండాలి. (11) ఫలితాలు తెలిపిన వెంటనే గెలుపొందిన వారి లైసెన్సు ఫీజు మొదలగునవి చెల్లించుటకు లెటరు వ్రాయబడును. (12) ఫలితములు పొందుటకు 45 పైసల పోస్టలు స్టాంపులు పంపాలి. (13) ఒక కుటుంబమును ఒక ఎంట్రీమాత్రమే పంపాలి. (14) ఇంగ్లీషు, ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయాలి. (15) కటింగ్ లేక నిబంధనల కాపీ ఫలితాలు ఉపయోగాంను పొందు కొండి

Director Contest Department
JAPAN AGENCIES (D-98)
Post Box No. 1194, DELHI - 6.

రేపే విడుదల!
ఈ దిగువ కేంద్రములలో
ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	- వెంకటేశ్వర (ఎ.సి)
గుంటూరు	- కృష్ణ మహల్
విశాఖపట్నం	- అలంకార్ థియేటర్
రాజమండ్రి	- అప్సర థియేటర్
కాకినాడ	- పద్మనాభా టాకీస్
నెల్లూరు	- కనక మహల్
తెనాలి	- రాజ్యంపిక్చర్‌ప్యాలెస్
విజయనగరం	- శ్రీకృష్ణ సినిమా
ఏలూరు	- రమామహల్
భీమవరం	- పద్మశ్రీ పిక్చర్‌ప్యాలెస్
మచిలీపట్నం	నటరాజ్ పిక్చర్‌ప్యాలెస్ మినర్వా టాకీస్
గుడివాడ	- నీలామహల్
శ్రీకాకుళం	- సూర్యమహల్
అమలాపురం	- కమలేశ్వరటాకీస్
తణుకు	- నరేంద్రచిత్రమందిర్
తాడేపల్లిగూడెం	- ప్రభాతటాకీస్
అనకాపల్లి	- సత్యనారాయణ పిక్చర్‌ప్యాలెస్
చీరాల	- గోపాలకృష్ణటాకీస్
ఒంగోలు	- శ్రీరామ్ పిక్చర్‌ప్యాలెస్
చిలకలూరిపేట	- రామకృష్ణ టాకీస్
ద్రాక్షారామం	- లక్ష్మీటాకీస్

* * *

హైదరాబాదు	- వెంకటేశ (ఎ. సి)
సికిందరాబాదు	- రాజేశ్వర్
వరంగల్లు	- రాజరాజేశ్వరీ టాకీస్
ఖమ్మం	- వెంకటలక్ష్మీటాకీస్
నిజామాబాద్	- ప్రభాత్ టాకీస్

* * *

తిరుపతి	- వి.వి. మహల్
కర్నూలు	- అలంకార్ టాకీస్
అనంతపూర్	- నీలం థియేటర్
కడప	- రవునక్ పిక్చర్‌ప్యాలెస్
బళ్ళారి	- మంబారక్ టాకీస్
మదనపల్లి	- జ్యోతి సినిమా

బుకాయింపులు మాని విరాళాల లెక్కలు చెప్పండి

జూపూడి ప్రభృతులకు

ప్రకాశచంద్ర శతపథి హెచ్చరిక

విజయవాడ, ఏప్రిల్ 24

ప్రత్యేకాంధ్ర ఆందోళన సందర్భంగా వసూలు చేసిన విరాళాలు ప్రకటించాలనీ ఒక్కొక్కరు ఒక్కొక్క కారులో మకాం కొంది తిరగడం మహారాజభోగాలకు అలవాటుపడి హోటల్సులో దిగడం, వీటి ఖర్చుల వివరాలను వెల్లడించాలని ఆంధ్ర ప్రజా పార్టీ కార్యదర్శి, వేర్పాటు ఉద్యమ నాయకుడు డాక్టర్ ప్రకాశ చంద్ర శతపథి నిన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఆయన తన ప్రకటనలో యింకా యీ విధంగా తెలియ చేశారు

ఆంధ్రోద్యమంలో పాల్గొనిన వేర్పాటు కాంగ్రెస్ వాదులు, స్వతంత్రపార్టీ, జనసంఘం, సోషలిస్టు తదితర పక్షాలు, వ్యక్తులు వసూలు చేసిన విరాళాలు ప్రకటించమని కోరుతూ పత్రికల్లో ప్రకటన చేశాను. సమావేశాల్లో అడిగాను, సమాధానంలేదు. లెక్కలు ప్రకటించలేదు. జనసంఘంవారినికూడా నా ప్రకటనలో పేర్కొన్నందుకు వసూలు చేసిన పైకము లెక్కలు ప్రకటించమని కోరినందుకు 17 వ తేదీ "స్థానిక ఇంగ్లీషు పత్రిక"లో సమాధానంగా జూపూడి యజ్ఞనారాయణగారొక ప్రకటన చేస్తూ ఎక్కి వావంగారి పేరిట నేను కూడా విరాళాలు వసూలు చేసినట్లు, ఫ్రంటు కార్యదర్శి పదవి నుండి తొలగించినందున యీ ఆరోపణ చేస్తున్నట్లును, ఆంధ్రోద్యమాన్ని విచ్ఛిన్నం చేయదలచి నేనిలా ప్రకటన చేస్తున్నట్లు ఆరోపించారు.

అక్రమారోపణలు చేసినందుకు సివిల్, క్రిమినల్ దావాలు గైకొనబడునని బెదిరించారు. ఇందుకు సమాధానం ఆ దినమే అనగా 17 నే స్థానిక ఇంగ్లీషు దిన పత్రికకు పంపాను. కానీ ఎందుకో అది ప్రకటింపబడలేదు ప్రకటిస్తామనిమాత్రం వారం రోజులుగా ఆ పత్రికా సంపాదకుడు చెబుతున్నాడు

విరాళాలు వసూలుచేసి అక్రమ వినియోగం జరిగినట్లు ప్రజల్లో ప్రబలంగా వున్న అభిప్రాయమే నేను వ్యక్తపరిచాను. న్యాయ విచారణకు నేను సిద్ధం. సత్వరమే జరిపించాలని జూపూడి వారిని కోరుతున్నాను

నేను నేనుగా గాని, తెన్నేటి పేరిటగాని ఒక్క నయాపైసా వసూలు చేయలేదు. చేయవాదను తత్వం [illegible] నేను వసూలుచేసినటు జూపూడిగాని మరెవరు గాని బుజావు చేసి యేశిక్షకైనా నేను బద్ధుడను. జూపూడి వారు తమ మిత్రులు అందుకు వారు కూడా సిద్ధమేనా అని అడుగుతున్నాను.

15 వ తేదీ మధ్యాహ్నం మాయింటికి జూపూడివారు వచ్చి నన్ను కలసి దయచేసి దిబ్బునుగూర్చి ప్రకటనలు చేయరాదని కోరారు. నేను వ్యక్తిగతంగా ఎవరిని ద్వేషంతో ప్రకటించలేదని, విరాళాలు వసూలుజేసి దుర్వినియోగం చేయడం చూస్తూ మిన్నకుండజాలనని - విరాళాలు వసూలు చేసినవారు లెక్కలు ప్రకటించడం అవసరమని చెప్పాను. బుజామాలి, బామాలి భయపెట్టి భంగపాటుచెంది, తదుపరి నాపై ఆరోపణలతో ప్రకటన చేశారు. సంతోషం నేను యే న్యాయవిచారణకైనా సిద్ధమేనని ఛాలెంజి చేస్తున్నాను. ఇప్పటికైనా మించి పోయినదిలేదు జై ఆంధ్రఫ్రంటు నాయకులు వసూలుచేసిన మొత్తం వివరాలు, ఖర్చులు ప్రకటించమని కోరుచున్నాను.

ఒక్కొక్కరు ఒక్కొక్క కారులో మకాంకొంది తిరగడం, మహారాజభోగాలకు అలవాటుపడి హోటల్సులో దిగడం, జరిపిందిన ఖర్చుల వివరం ప్రకటించమని కోరుతున్నాను. అప్పుడు వారు జేబునుండి తీసి స్వంతంగా ఖర్చుచేసినదీ, ప్రజాధనం వినియోగించినదీ తెల్లమవుతుంది. ఈ పని చేయక ఎదుటివారిపై నిందలు వేసి బూకరిస్తే తమపై చేయబడిన ఆరోపణలు మాసిపోవని జై ఆంధ్రఫ్రంటు నాయకులను హెచ్చరిస్తున్నాను.

జై ఆంధ్ర ఫ్రంటు కార్యదర్శి పదవి రాకపోవడంతో యీ ఆరోపణలు చేశానని జూపూడి వారన్నారు. నేను మార్చి నెల 27 వ తేదీనే తెన్నేటి వారికి ఫ్రంటుకొనివారు (అప్పటికి సమితి) జరుపుచున్న అప్రజాస్వామిక, అనైతిక విధానాల గూర్చి నివేదించినాను పై దొంగదలచినానని వ్రాశాను వారు రాజమండ్రి సభలకు రమ్మనితొందర కూడదని జాబు వ్రాసి రాజమండ్రి సభలకు వెళ్ళాను. నే వ్రాసిన జాబు, తెన్నేటి వారు వాకడ గలవు.

రాజమండ్రిలో కూడా మొదటి రోజు ఇవన్ని అడిగినాను. న్యాయయత్నాలు విఫలమైనందున కార్యదర్శిపదవికి రాజీనామా చేశాను. ఆ వివరాలు పత్రికల్లో నూ వచ్చినవి. నా రాజీనామా తరువాతే మరురోజు వారి ఫ్రంటు ఎన్నికలు జరిగినవి ఆ విషయం పత్రికలలో ప్రచురించబడినది. 8 వ తేదీ మధ్యాహ్నం కార్యక్రమంలోగాని, బహిరంగసభలో గాని నే పాల్గొనలేదు ఇది యెల్లరికీ తెలిసిన విషయమే. ఇట్టి స్థితిలో నాపై అబద్ధాలు వల్లించడం జూపూడిలాంటివారికి తగని విషయం.

ఆంధ్రోద్యమాన్ని విచ్ఛిన్నం చేయాలనే యత్నం సాగిస్తున్నట్లు నాపై అసత్యం పలికారు. జూపూడివారు నాలికీయంగా పుట్టక మునుపునుండి నాలుదశాబ్దములుగా ఆంధ్రోద్యమంలో నుండి ఆంధ్ర ప్రజల శ్రేయస్సు కొరకు కృషి కొనసాగిస్తున్నాను. 1956 లోనూ 1969 లోనూ పెద్దమనుష్యుల ఒడంబడికలోనూ, బ్రహ్మానందరెడ్డిగారితో లాలూచీయై ఆంధ్రప్రజల హక్కులకు విరుద్ధంగా అఖిలపక్ష ఒడంబడికలోను ఆంధ్ర ప్రజల ప్రయోజనాలను గంగపాలు జేసి, ప్రజాస్వామిక సాంప్రదాయాలకు విరుద్ధంగా సంతకములు జేసినది, అప్పన్న, జూపూడి గారలేనన్నది గుర్తుచేయనవసరం లేదనుకుంటాను తమ స్వార్థమే తప్ప యేనాడూ ఆంధ్ర ప్రజాశ్రేయస్సును గూర్చి, ఆంధ్ర దేశాభ్యున్నతిని గూర్చి ఆలోచించని అనాలోచనాపరులు యీనాడు ఉద్యమంలో చేరి తమ స్వార్థాలకే కృషి చేస్తున్నారే గాని ఆంధ్ర ప్రజల అభ్యున్నతికి కాదని గుర్తు చేస్తున్నాను

నేను 17 వ తేదీన ఇచ్చిన ప్రకటన ఇతరదిన పత్రికలో ప్రకటింపబడక పోవడంలో కూడా జూపూడి ప్రభృతుల పాత్ర వుందేమో మరి.

గజిటీర్ల పునర్వ్యవస్థీకరణలో అసాధారణ జాప్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

గజిటీర్లను పునర్వ్యవస్థీకరించవలసిన కేంద్ర పథకం అమలులో జరుగుతున్న అసాధారణజాప్యానికి కేంద్రమంత్రిత్వశాఖను పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తీవ్రంగా విమర్శించింది.

ఈ గజిటీర్లకు సంబంధించిన పథకం వివరాలను అప్పటి విద్యామంత్రిత్వశాఖ 1951 లో పార్లమెంటుకు సమర్పించిందని, కమిటీ లోక్‌సభకు అందజేసిన తన 86 వ నివేదికలో పేర్కొన్నది.

ఈ పథకానికి వివరాలను, నిపుణుల కమిటీ 1955 లో రూపొందించింది.

"దేశం ప్రజలు", "చరిత్ర-సంస్కృతి", "ఆర్థిక వ్యవహారం మరియు కొన్ని కళాపాలు, మరియు పరిపాలన, ప్రజా సంక్షేమం అనే గజిటీర్లతో పాటు 337 జిల్లాల గజిటీర్లను తయారుచేయవలసి వుంది.

ఈ మొత్తం పని ఐదు సంవత్సరాలలో పూర్తి చేయాలని అప్పుడు అనుకున్నారు.

ఇంత వరకు భారత గజిటీర్లలో మొదటి సంపుటి, 337 జిల్లా గజిటీర్లలో 119 మాత్రమే ప్రచురించబడినందుకు కమిటీ తన ఆశ్చర్యాన్ని ప్రకటించింది.

భారత్ గజిటీర్ల ప్రచురణలో జరిగిన అసాధారణ జాప్యాన్ని సమర్థించుకొనటానికి ఎటువంటి కారణాలుకూడా సరియైనవిగా వుండబోవు అని కమిటీ తెలిపింది

విశాఖ ప్రాంతంలో భాట్టం శ్రీరామమూర్తి పర్యటన

విశాఖపట్నం, ఏప్రిల్ 23

విశాఖ ప్రాంతంలో మాజీమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి దాదాపు పదిరోజులపాటు 60 బహిరంగ సభలో ప్రసంగించారు. సభలన్నీ ప్రశాంతంగా జరిగాయి

అనకాపల్లి, శృంగవరపుకోట, విజయనగరం, భీమునిపట్నం తాలూకాలలో ఈ బహిరంగసభలు జరిగాయి.

సభలన్నీ ప్రశాంతంగా జరిగాయని, శ్రీయుతులు యం జగన్నాథం, ఎ. అప్పారావులు ఒక ప్రకటనలో తెలిపారు. సభలకు వ్యతిరేకంగా ప్రతిఘటనజరిగినట్లు 23-4-73 వ తేదీ ఆంధ్రపత్రికలో వచ్చిన వార్త సత్యదూరమని వారు పేర్కొన్నారు.

పి. హెచ్. డి ఫలితాలు

హైదరాబాదు, ఏప్రిల్ 24

బాటనీలో శ్రీ డి శ్రీరామమూర్తికి, జెనెటిక్సులో శ్రీమతి యస్. అన్నపూర్ణా దేవికి ఉస్మానియా విశ్వవిద్యాలయం పి. హెచ్. డి డిగ్రీ ఇవ్వడానికి అర్హులుగా ప్రకటించింది.

బి. ఇడి. పరీక్ష ఫీజు చెల్లింపుకు ఆఖరి గడువు

హైదరాబాదు, ఏప్రిల్ 24

1973 ఫిబ్రవరిలో జరిగిన పరీక్షల్లో ఫెయిలయిన విద్యార్థులు, 1973 మే లో జరుగనున్న పరీక్షలకు హాజరు కాదలచిన పక్షంలో పరీక్ష ఫీజు మే 2 లోపల చెల్లించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్సు తెలియజేస్తున్నారు

హైదరాబాద్ వైద్య ఉద్యోగుల కార్యాచరణ కమిటి నిర్ణయం

ఈ నెల 26 నుంచి నిరాహార దీక్షలు జరపాలని

హైదరాబాద్, ఏప్రిల్ 24

తమ డిమాండ్ల సాధనకోసం ఈ నెల 26 వ తేదీ నుంచి నిరాహారదీక్షలను ప్రారంభించాలని గత సాయంత్రం ఇక్కడ సమావేశమైన హైదరాబాద్ వైద్య ఉద్యోగుల కార్యాచరణ కమిటీ నిర్ణయించింది. ఈ నెల 17 వ తేదీన ప్రారంభించవలసిన ఈ నిరాహారదీక్షలు వాయిదా వేయబడ్డాయి

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న ఉద్యోగులకోర్కెలను పరిష్కరించాలని, అన్ని స్థాయిలలోనూ ఇబ్బందులను పరిష్కరించే కమిటీని పునరుద్ధరించాలని వైద్యఉద్యోగులు కోరుతున్నారు.

నిరాహారదీక్షతో ప్రభుత్వం కదలక పోతే, ప్రత్యక్ష కార్యాచరణకు దిగటంతప్ప ఉద్యోగులకు మరో ప్రత్యామ్నాయం లేదని మెడికల్ యెంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి. రామశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన వైద్య ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

భారత్-ఉ॥ కొరియా వాణిజ్య ఒప్పందం

పాంగ్‌యాంగ్, ఏప్రిల్ 23

భారత్ - ఉత్తరకొరియాలు 1973 వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశాయి.

రెండు దేశాల వాణిజ్య ప్రతినిధివర్గాల మధ్య ఇక్కడ జరిగిన చర్చల అనంతరం ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ప్రతినిధి వర్గాలమధ్య చర్చలు స్నేహ సుహృద్భావ వాతావరణంలో జరిగాయని టాస్ వార్తా సంస్థ తెలిపింది.

ఒప్పందం ప్రకారం యంత్రాలను పరికరాలను, రసాయన ఉత్పత్తులు మొదలయిన వాటిని ఉత్తర కొరియా భారత్‌కు సరఫరా చేస్తుంది

భారతదేశం మోటారు టైరు, జూట్ ఉత్పత్తులు, తోలు వస్తువులను ఉత్తర కొరియాకు సరఫరా చేస్తుంది

వివిధభారతి హైద్రాబాద్,
విజయవాడ కేంద్రాలలో
27-4-73 శుక్రవారం
రాత్రి 9-30 గంటలకు
సురేష్ మూవీస్
"జీవన తరంగాలు"
చిత్రం ప్రత్యేక కార్యక్రమం,
ఈ చిత్రదర్శకుడు శ్రీ తాతినేని
రామారావుగారితో కొందరు
మహిళలు జరిపిన గోష్ఠి వినండి.

ఈజిప్ మంత్రివర్గ నిర్ణయాలు

కైరో ఏప్రిల్ 25

ఇజ్రాయిల్‌తో యుద్ధంవల్ల ఏర్పడే అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు వీలుగా ఈజిప్టు మంత్రివర్గం అనేక చర్యలను ఆమోదించిందని ఈజిప్టు పత్రికలు తెలిపాయి

నాలుగు గంటల మంత్రివర్గ సమావేశం వివరాలను ప్రకటిస్తూ సాయుధదళాల సర్వీసులో మొత్తం వనరులు, వస్తువులు వుంచేందుకు ప్రధాన నిర్ణయం తీసుకోవటం జరిగింది.

క్యాబినెట్‌కు ప్రత్యేక ఆపరేషన్ రూమ్‌తోపాటు అన్ని మంత్రిత్వ శాఖలకు ఆపరేషన్ రూములను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.



Mrs. RAJSULOCHENA
Phone: 440147
"ARUNA"
70, G. N. CHETTY ROAD
T. NAGAR, MADRAS-17.

తెలుగు ప్రేక్షక లోకానికి నమస్కారములు!

"తాత-మనవడు" చిత్రంలోని నాకొత్తతరహా పాత్రను అభినందిస్తూ మీరు వ్రాసిన ఉత్తరాలు అందాయి! కృతజ్ఞతలు. కొత్తతరహా చిత్రాలను ఆదరించే తెలుగు ప్రేక్షకలోకానికి, ఇంత మంచి అవకాశం కల్పించిన నిర్మాత-దర్శకులకు మరొక్కసారి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలుపుకుంటున్నాను..

రాజసులోచన 3-4-73





విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ ఎ. వెంకటేశ్వరరావు
ఎడిటర్ సి. రాఘవాచారి ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు.
విజయవాడ-520004. R. No. 1138/57